జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 15-11-2025 పేజీలు : 18



రాజన్న సిరిసిల్ల : జిల్లాలో వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి... భౌ..భౌమంటూ జనాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. గుంపులు గుంపులుగా ప్రజలపై దాడి చేస్తుండటంతో వీధుల్లో కుక్కలను చూసి భయపడుతున్నారు. రాత్రుల్లో వాహనదారులను పరుగులు పెట్టిస్తున్నాయి. బస్‌స్టేషన్లు, మార్కెట్ ప్రాంతాల్లో చేతుల్లో బ్యాగులు ఉంటే లాకెళ్లుతున్నాయి. జిల్లాలో గడిచిన పది నెలలు 4642 మంది కుక్క కాటుకు గురైన బాధితులు ఉన్నారు. జిల్లా కేంద్రంలో గత నెలలో గంట వ్యవధిలోనే ఒక కుక్క 40 మందిపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసింది. జిల్లా కేంద్రంతో పాటు ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట, ముస్తాబాద్, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి, బోయిన్‌పల్లి, వేములవాడ, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి మండలాల్లో ప్రతిరోజు ఏదో ఒకచోట కుక్కల దాడుల సంఘటలు జరుగుతూనే ఉన్నాయి. గత సంవత్సరం ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాకు చెందిన రాజ్యలక్ష్మి అనే వృద్ధురాలు కుక్కలు దాడిలో చనిపోయింది. తీవ్ర గాయాలతో మంచాన పట్టిన వారు ఉన్నారు. జిల్లాలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు, జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు కుక్క కాటుకు గురవుతున్నారు. కుక్కలతో ప్రజలు బిక్కుబిక్కుమనే పరిస్థితి ఏర్పడింది.

మిగతా 18లో...

- భయటకు రావాలంటే జంకుతున్న జనం
- రాత్రులు వేళల్లో వాహనదారుల ఇబ్బందులు
- స్కూలు పిల్లల చేతుల్లోంచి బ్యాగుల లాక్కెళ్లుతున్న వైనం
- చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు





# వీధి కుక్కలతో భయం.. భయం

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పాలన




- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ధర్మారం మండలం నంది మేడారంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 14: రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ధర్మారం మండలం నంది మేడారంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నంది మేడారం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు

మిగతా 7లో...

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 37 మందికి జరిమానా

**ఎస్సై రాహుల్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల లో మద్యం తాగి వాహనాలు నడిపిన 37 మందిని శుక్రవారం రోజు కోర్టులో హాజరుపరచగా గౌరవ మెజిస్ట్రేట్ సిరిసిల్ల జయశ్రీ మేడం 29 మంది ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల ,చొప్పున ఇద్దరికీ 1500 రూపాయల చొప్పున, ఒకరికి ?2,000 జరిమానా విధించారు. ఫోర్ వీల్ వాహనాలు నడిపిన ఐదుగురికి ఐదువేల రూపాయల జరిమానా విధించినట్టు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని నడిపిన వాహనదారులను కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.



# ఖనిలో ఘనంగా చాచాజీ జయంతి వేడుకలు



**గోదావరిఖని , నవంబర్ 14(ప్రజా జ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో తొలి ప్రధాని వహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం సమీపంలోని నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూనెహ్రూ ప్రవేశపెట్టిన పంచ వర్ష ప్రణాళికల వల్లే దేశం ఆర్థికంగా బలంగా ఉందని గుర్తు చేశారు.ముందు చూపుతోనే భారీ పరిశ్రమలు,ఫారిన్ పాలసీ విధానం ద్వారా ఇతర దేశాల నుంచి పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు.దేశానికి నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు.ఎన్ ఎస్ యు ఐ ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి,బొంతల రాజేష్,ఎండీ ముస్తఫా,పాతిపెల్లి ఎల్లయ్య,కొమ్ము వేణు,దొంతు శ్రీనివాస్,బాల్ రాజుకుమార్,తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్,పంజా శ్రీనివాస్,ధూళికట్ట సతీష్,నమిండ్ల ఎల్లేష్,అశోక్,బండి రామ్,మరువక శంకర్,బెంట్ హాస్ శ్రీను,దొంత సతీష్,వంశీ,అవినాష్,దినేష్,సుమంత్, చరణ్,రోహిత్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు హర్షణీయం

**- కాంగ్రెస్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు**

**నాగుల విష్ణు ప్రసాద్**

**వేములవాడ, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు హర్షణీయమనికాంగ్రెస్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడునాగుల విష్ణు ప్రసాద్ కొనియాడారు. ఈ సందర్భంగా నాగుల విష్ణు ప్రసాద్ శుక్రవారం భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీకి శుభ సూచికమని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని స్పష్టమైందని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆకాంక్షించారు.



# జాతీయ బాలల దినోత్సవం వేడుకలు

**రచ్చపల్లి పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్సుల పోటీలు**



**ధర్మారం,నవంబర్14(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్యాన్సీ డ్రెస్సుల పోటీలునిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణ,వివిధ వృత్తులను,సైనికులనుప్రతిబింబించేడ్రెస్సులతోఅబ్బురపరిచారు. ఆయా వేషాధారణకు తగిన విధి నిర్వహణ వివరాలను విద్యార్థులు వివరించారు.పాఠశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కొరకు వచ్చిన తల్లిదండ్రులు విద్యార్థుల వేషాధారణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీమోహనా చార్యులు మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయ నాయకుల పట్ల,వివిధ వృత్తుల పట్ల అవగాహన కల్పించుట కొరకే ఈ ఫ్యాన్సీ డ్రెస్సుల పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని విశ్వాంక్ సాయి, ద్వితీయ బహుమతిని శాన్విక శ్రీ, తృతీయ బహుమతిని మనన్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్ పర్సన్ తాళ్లపల్లి ప్రమీల, ఉపాధ్యాయులు సముద్రాల సంపత్,కోడి లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ రచన విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపు పై కాంగ్రెస్ నాయకులు సంబరాలు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య**



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 14( ప్రజా జ్యోతి):** పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ చేయని అభివృద్ధి సంక్షేమంపథకాలుసిఎంరేవంత్‌రెడ్డిచేసి చూపుతున్నారని,కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ పంచిన బాకీ కార్డులను ప్రజలు తిరస్కరించారని ఇక బి ఆర్ ఎస్ పార్టీ కి రాజకీయ మనుగడ లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిపించిన ఓటర్లకు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఒక్క సారీ అవకాశం ఇస్తే ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం చేసి సిఎం రేవంత్ రెడ్డి, చూపుతారన్నారు. 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ పాలనలో జూబ్లీహిల్స్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మంచినీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ ప్రజలు తమతో అన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోరేవంత్ రెడ్డి ప్రజా పాలనను చూసి ఓర్వలేక బదనాం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డుల పేరుతో జూబ్లీహిల్స్ ఓటర్ల కు పంచిపెడితే ప్రజలు తిరస్కరించి వారిని నమ్మలేదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ ఒక నెల రోజుల ముందు నుండి సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. మాజీ క్రికెట్ క్రీడాకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజారుద్దీన్ కు మంత్రిని చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి చేసే పార్టీ అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ఎర్రగడ్డ ఎనిమిది డివిజన్లో ఇన్చార్జి గా నాయకత్వం వహించి నవీన్ యాదవ్ గెలుపు కోసం తామందరం కృషి చేయడం జరిగిందని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి అజారుద్దీన్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌లు కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ కు తిరుగులేదు

**-ఇక నుంచి ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే గెలుపు-స్థానిక ఎన్నికల్లోను జూబ్లీహిల్స్ ఫలితమే పునరావృతం**

**-వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ టౌన్, నవంబర్ 14 ( ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ సాధించడంతో ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ కు తిరుగులేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్తారని తెలిపారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని అక్కడి ప్రజలు నిరూపించారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ ఫలితాలు పునరావృతం అవుతాయనీ, ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని రాష్ట్రంలోతిరుగు లేదని రాజేందర్రావు పేర్కొన్నారు.

# సుల్తానాబాద్ లో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, నవంబర్ 14: (ప్రజా జ్యోతి):** దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబాలల పట్ల అపారమైన ప్రేమతో, వారి భవిష్యత్తు కోసం కృషి చేసిన నేతగా నెహ్రూ గారి చరిత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య, విజ్ఞానం, అభివృద్ధి రంగాల్లో నేటి భారత్‌కు బలమైన పునాదులు వేశారన్నారు. చిన్నారులు సమాజ నిర్మాణంలో కీలక పాత్రధారులని, వారికి నాణ్యమైన విద్య, మంచి అవకాశాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కలలు నిజమయ్యేలా ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్



విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్ పన్నాల రాములు, సాయిరి మహేందర్,గాజుల రాజమల్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల్లో ప్రొస్టేడ్ గ్రంధి సమస్యలు పెరుగుతున్నాయి

**యశోద హాస్పిటల్ యూరాలజిస్ట్, డాక్టర్ అమన్ చంద్ర దేశ్ పాండే**

**కరీంనగర్ టౌన్ నవంబర్ 1(4 ప్రజా జ్యోతి ):** పురుషుల్లో వయస్సు పెరిగేకొద్దీ ప్రొస్టేడ్ గ్రంధి పెరగడం ఒక సాధారణ సమస్యగా వైద్యులు చెబుతున్నారు. యశోద హాస్పిటల్ యూరాలజిస్ట్, అన్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అమన్ చంద్ర దేశ్ పాండే కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో శు క్రవారం రోజున ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ, ఈ పరిస్థితిని వైద్యపరంగా బెనైన్ ప్రోస్టాటిక్ హైపర్ ప్లేసియా అని పిలుస్తారని తెలిపారు. ఇది క్యాన్సర్ కాకపోయినా, మూత్రం రావడంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. ప్రోస్టేట్ ఎందుకు పెరుగుతుంది అంటే వయస్సుతో హార్మోన్ మార్పుల కారణంగా, ముఖ్యంగా (డైహైడ్రో టెస్టోస్టెరాన్) ప్రభావంతో ప్రోస్టేట్ కణాలు పెరుగుతాయని, ఇది సహజ ప్రక్రియ అయినప్పటికీ కొందరికి అధికంగా పెరిగి సమస్యలు కలిగిస్తుందని వివరించారు. ఈ లక్షణాలుమూత్ర ప్రవాహం నెమ్మదిగా రావడం, ఆపి, ఆపి రావడం, పూర్తిగా వెళ్ళలేదనే భావన, రాత్రిళ్లు పలుమార్లు మూత్రం రావడం, అకస్మాత్తుగా మూత్రం రావడం. కారణాలు అన్నారు. చివర్లోచుక్కలుగారావడం,అనితెలిపారు. **వ్యాధి లక్షణాలు..**వైద్యపరంగా లూట్స్ (లోయర్ యూరినరీ ట్రాక్టు సిఎంపీతోమ్స్)గా వర్గీకరిస్తారు దీనికి చికిత్సలు కన్జర్వేటివ్ థెరపీ మందులతో చికిత్స , ప్రారంభ దశల్లో మందులు ఉపయోగించి ఉపశమనం పొందవచ్చు. ఆల్ఫా బ్లాకర్స్ %-% ప్రోస్టేట్ కండరాలను సడలించి మూత్ర మార్గం విప్పవచ్చు, హార్మోన్ నిరోధక మందులు ప్రోస్టేట్ పరిమాణాన్ని తగ్గిస్తాయి కొన్నిసార్లు రెండింటిని కలిపి వాడతారు.మందులు పని చేయని రోగులకు ఆధునికచికిత్సలు అవసరం అవుతాయని తెలిపారు.ప్రచలితమైన శస్త్రచికిత్స పద్ధతి.ఎలక్ట్రిక్ కరెంట్‌తో అదనపు ప్రోస్టేట్




కణజాలాన్ని తొలగిస్తారు. కొన్నిసార్లు, వంటి దుష్ప్రభావాలు ఉండవచ్చునిచెప్పారు,ప్రస్తుతంప్రపంచవ్యాప్తంగాప్రత్యామ్నాయంగా అత్యుత్తమ ఫలితాలు ఇస్తున్న పద్ధతి అని అన్నారు దీనివల్ల ప్రయోజనాలురక్తస్రావం చాలా తక్కువ,తొలగించిన కణజాలాన్ని మోర్సెలెటర్‌తో బయటకు తీస్తారు, త్వరితగతిన కోలుకునే అవకాశం, కొత్త మినిమల్ ఇన్వేసివ్ పద్ధతులు,రేజుమ్ స్టీమ్ థెరపీ,ప్రోస్టేట్‌లోకి ఆవిరిని పంపి అదనపు కణజాలాన్ని కరిగిస్తారు. డే-కేర్ ప్రొసీజర్లో కల్ యానస్థీషియా చాలు లైంగిక సామర్థ్యం కాపాడబడుతుంది.త్వరగా జీవితంలోకి తిరిగి చేరవచ్చు ఊరోలిస్ట్ ప్రోస్ స్టేట్ గోడలను చిన్న మెటల్ క్లిప్స్‌తో వైపులా లాగడం ద్వారా మూత్రం వెళ్లే దారి విప్పుతారు.తక్షణ ఫలితం క్యాథెటర్ అవసరం చాలా తక్కువ అదే రోజు ఇంటికి వెళ్ళవచ్చులైంగిక సామర్థ్యం దెబ్బతినదు అని తెలిపారు.ఈ విలేకరుల సమావేశం లో పిఆర్ఓ రాజు యశోద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారమిత లో కనువిందు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్



**కరీంనగర్ టౌన్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం పురస్కరించుకుని ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాఎఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులచే, ఉపాధ్యాయులచే చిత్రించబడిన దాదాపు 700 కి పైగా కళాకృతులను ప్రదర్శించారు. ఈ కళాకృతులలోముఖ్యంగామహిళాసాధికారత,ప్రకృతి,పర్యావరణం , వివిధ అంశాలపై వేసిన పెన్సిల్ స్కెచ్ లు, పెయింటింగ్ లు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రష్మిత , వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు , ప్రిన్సిపాల్ గోపికృష్ణ,సమన్వయకర్తలునాగరాజు,రాము,ఆర్ట్‌టీచర్అజింక్యా,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపుపై ఆర్యవైశ్యుల హర్షం

**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై శుక్రవారం వేములవాడలో ఆర్యవైశ్యులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్ల పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా తాటికొండ పవన్ కుమార్ మాట్లాడుతూ ఉపఎన్నిక సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ ప్రచారంలో కీలకపాత్ర పోషించి, గెలుపులో భాగస్వాములు కావడం హర్షణీయం అని కొనియాడారు. వేములవాడ నియోజకవర్గం ప్రజలు ప్రచారంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ నరాల శ్రీనివాస్, అవోపా నాయకులు సత్య నారాయణ, ఆమెటి శ్రీనివాస్, భూస విజయ కుమార్, దైత సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**- అనుపురం జడ్పిహెచ్ఎస్ లో చిల్డ్రన్ డే**

**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** వేములవాడ అర్బన్ మండలం




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి, 9వ తరగతి విద్యార్థులు ఇతర తరగతులకు వెళ్లి పాఠ్యాంశములను బోధించడం, విద్యార్థిని, విద్యార్థుల యొక్క ప్రశ్నలకు జవాబులు ఇవడం ఆకట్టుకుంది. తెలుగు ఉపాధ్యాయులుగా చరణ్ తేజ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా శివాని, హెడ్మాస్టర్ గా రంగు రక్షిత, జగన్, అనిల్, బంట్రోతుగా నాగచైతన్య, పవన్, మ్యాస్ ఉపాధ్యాయురాలిగా అమూల్య, బయాలజీ టీచర్ గా కళ్యాణి, ఫిజిక్స్ టీచర్ గా కళ్యాణ్, హిందీ టీచర్ గా అసిఫా, తెలుగు టీచర్ గా వ్యవహరించి, ప్రశంసలు పొందారు. ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు విఠల్, ఉపాధ్యాయులు కవిత, రమేష్, దేవేందర్, మానువాడ శంకర్, రవీందర్, రమేష్, నిఖిత, బిఈడి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులతో మహిళా ఆత్మహత్య

**రామగిరి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :**మంచిర్యాల జిల్లా పోతారం



గ్రామానికి చెందిన వోడ్నాల రాజేశం కూతురు సుప్రియ అలియాస్ మనుశ్రీ (23) అదనపు వరకట్న వేధింపులు తట్టుకోలేక ఉరివేసుకొని చనిపోయిన ఘటన శుక్రవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. 2023లో సుప్రియను కల్వచర్ల గ్రామానికి చెందిన వేముల సతీష్‌తో పెళ్లి చేశారు. పెళ్లి సమయంలో 13 తులాల బంగారం, రూ.2 లక్షల విలువైన గృహోపకరణాలు వరకట్నంగా ఇచ్చినా, భర్త సతీష్, అత్త భూలక్ష్మి, మామ చంద్రయ్య, బావ స్వామిలు అదనంగా మరో రెండు లక్షలు తీసుకురావాలని తరచూ ఒత్తిడి పెంచుతూ, ఆమెను శారీరకంగా%-%మానసికంగా వేధిస్తున్నారని తెలిసి ఒకసారి పంచాయతీ పెట్టిన తర్వాత మంచిగా చూసుకుంటామనీ హామీ ఇచ్చినా, వేధింపులు ఆగలేదని తండ్రి రాజేశం ఫిర్యాదులో పేర్కొన్నారు. నవంబర్ 14వ తేదీ ఉదయం 3 గంటలకు సుప్రియ ఉరివేసుకుని చనిపోయిందని బావ స్వామి ఫోన్ చేయగా, వెంటనే అక్కడికి చేరుకున్న తాము బెడ్‌రూమ్‌లో సుప్రియ మృతదేహాన్ని చూసి, ఆమె చేతి గాజులు పగిలి ఉండటం, ఎడమ చేతికి గాయాలు, మెడ చుట్టూ ఉరి గుర్తులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సుప్రియ తండ్రి రాజేశం ఫిర్యాదు మేరకు రామగిరి ఎస్సై టీ.శ్రీనివాస్ కేసు నమోదు చేయగా, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్ శేఖర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి నైతిక విలువలు నేర్చుకొని, తల్లిదండ్రులు, గురువులు, దేశం పట్ల గౌరవంతో ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్. శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్




రవీందర్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 57 మందికి జరిమానాలు

**మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త**

**సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 14 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 57 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 57 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు ఇద్దరికి కి ఒక్కొక్కరికి 6000/- రూపాయలు జరిమానా.12 మందికి మందికి ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమాన.ఒక్కరికి 4000/- రూపాయల జరిమన విధించారు 42 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి



వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యార్థుల భవితకుభారతి ఫౌండేషన్ కృషి అభినందనీయం

**- జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య-ప్రభుత్వ పాఠశాలకు రోబోటిక్ కిట్ పంపిణీ**

**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోనిప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం భారతి ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రణీత్ ఆధ్వర్యంలో రోబోటిక్ కిట్ ను జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగాసైన్స్అధికారి దేవయ్య మాట్లాడుతూ రోబోటిక్‌కిట్ విద్యార్థులలోసృజనాత్మకతతో పాటుశాస్త్ర సాంకేతిక విద్యను పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో భారతి ఫౌండేషన్ సేవలు ఎనలేనివని కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం భారతి ఫౌండేషన్ రోబోటిక్ కిట్ అందించడం అభినందనీయం అన్నారు.దేశ భవిష్యత్తులో



సాంకేతిక విద్య ఆవశ్యకత ఎంతగానో ఉందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి ఫౌండేషన్ పాఠశాల ఇంచార్జ్ ప్రవీణ్, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, సలాం, కోటేశ్వర్, బాలకృష్ణ, హామీద్, జ్యోతి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

**కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేసిన సుడా చైర్మన్**

**కరీంనగర్ కలెక్టరేట్,నవంబర్ 14( ప్రజాజ్యోతి):** జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు జరిపారు.సంబరాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బ్యాండు కొట్టి,టపాసులు కాల్చి, స్వీట్లు పంచి కార్యకర్తలు నాయకులతో కలిసి డ్యాన్స్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి జూబ్లీ హిల్స్ ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో



నగరపాలికలతో పాటు అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రిజల్ట్ ఉంటుందని అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి జూబ్లీ హిల్స్ లో పని చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.సంబరాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బ్యాండ్ వాయిస్తూ నినాదాలు చేస్తూ ఉత్సాహంతో డ్యాన్స్ చేస్తూ సంబరాలు జరిపారు.

# వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవం

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలో



ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలలో స్థానిక స్వపరిపాలన బాలల దినోత్సవం జరుపుకున్నారు .ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ తో పాటు నెహ్రూ జయంతి బాలలచే ఉపాధ్యాయ దినోత్సవాన్ని వివిధ పాఠశాలల్లో జరుపుకున్నారు .ప్రైవేటు జ్ఞానదీప్, విజ్ఞాన్ వంటి ప్రభుత్వ పాఠశాల బొప్పాపూర్ ,గొల్లపల్లి ,ఎల్లారెడ్డిపేట ,యుపిఎస్ కోరుట్ల పేట ,రాజన్నపేట, కిష్ట నాయక్ తండ ,అల్మాస్పూర్ పాటు ప్రైమరీ హై స్కూల్ లలో ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. పిల్లలు ఉల్లాసంగా స్థానిక ఉపాధ్యాయులై ఉత్సాహంగా జరుపుకున్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆయిల్ పామ్ సాగు తో రైతులకు ఆదాయం

**- 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లోకి:**

**-రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్, నవంబర్ 14 :( ప్రజా జ్యోతి):** 72వ అఖిల భారత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా సహకార సంఘం అలాగే తిరుమల ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో రైతుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తం ఆయిల్ పామ్‌కు సాగుకు రైతులు ముందు అడిగేయాలి అన్నారు.ఆయిల్ పామ్ సాగు భవిష్యత్ రైతు ఆదాయానికి బలమైన ఆధారం అవుతుందని స్పష్టం చేశారు. అధిక దిగుబడులు, స్థిరమైన ఆదాయ వనరుల కల్పనలో ఈ పంట కీలకమని వివరించారు. మండలంలోని అనేక ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు విస్తృత అవకాశాలు ఉన్నందున రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు.“ధాన్యం కొనుగోలు %-% 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నిధులు”ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని తెలిపారు.“రైతుల కష్టానికి విలువ ధాన్యం కొన్న 48 గంటల్లోపే డబ్బులు మీ ఖాతాల్లో జమవుతాయి. రైతు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది” అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.నిపుణుల సూచనలు - శాస్త్రీయ పద్ధతులే లాభదాయకంకార్యక్రమంలో ఉద్యాన, వ్యవసాయ నిపుణులు ఆయిల్ పామ్ నాటే విధానం, నీటి వినియోగం, భూసార పరిరక్షణ, పురుగుమందుల నియంత్రణ, అధిక దిగుబడికి పాటించాల్సిన సూచనలను రైతులకు వివరించారు.**రైతుల్లో కొత్త ఉత్సాహం:**ఈ అవగాహన సదస్సుతో రైతుల్లో భారీ ఆసక్తి కనిపించింది. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, తిరుమల ఆయిల్ కేం సంస్థ అందించే సాంకేతిక సహాయం వంటి అంశాలపై రైతులు విశేష స్పందన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు. జిల్లావ్యవసాయ అధికారి శ్రీనివాస్ జిల్లా ఉద్యాన అధికారి జగన్ మోహన్ రెడ్డి మహేష్ వేంకటేశ్వర్లు మండల వ్యవసాయ అధికారి - పైడితల్లి. వెంకటేశ్వర్లుఆయిల్ కంపెనీ సీఈవో దామోదర్ రావు పన్నాల రాములు చిలక సతీష్ మింగాని శ్రీనివాస్ తొర్రికొండ ప్రభాకర్ సీఈవో సంతోష్ వ్యవసాయ అధికారులు, సహకార సంఘం సభ్యులు, తిరుమల ఆయిల్ కేం ప్రతినిధులు, స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## యూ డైస్, అపార్ అప్డేట్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-కేజీబీవీల్లో కావాల్సిన వసతులపై ఆరా**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 14 (ప్రజా జ్యోతి :** జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో యూ డైస్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూ డైస్, అపార్, రెసిడెన్షియల్ విద్యాలయాలు, కేజీబీవీ లు తదితర అంశాలపై కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.జిల్లాలో వివిధ విద్యాలయాలు 628 ఉన్నాయని, అన్ని స్కూళ్లలో యూ డైస్ ప్రక్రియ, అపార్ అప్డేట్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. బర్త్ సర్టిఫికెట్ జారీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ ప్రక్రియ వంద శాతం పూర్తి చేస్తే ప్రతి ప్రభుత్వ పథకం అమలు, వసతుల కల్పన, సిబ్బంది నియామకం, నిధుల మంజూరుకు ఎంతో కీలకమని తెలిపారు. స్కూల్స్, కాలేజీల బాధ్యులు ప్రణాళిక ప్రకారం పనిని పూర్తి చేయాలని ఆదేశించారు.ఇటుక బట్టిలు, రైస్ మిల్లులు, క్వారీలు తదితర స్థలాల్లో పనిచేస్తున్న కూలీల పిల్లలకు వర్క్ సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ఆ పిల్లలకు విద్యను అందించాలని, కావలసిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బాల



కార్మికులు, బిక్షాటన చేస్తూ పిల్లలు కనిపించకూడదని స్పష్టం చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? కావాల్సిన వసతుల పై ఆరా తీశారు. పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యాలయంలో సీసీ కెమెరా పెట్టాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, డీటీ డబ్ల్యూఓ సంగీత, జీసీడీఓ పద్మజ, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కేజీబీవీల ఎస్ఓలు, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-తల్లి పోషకాహారం తీసుకోవాలి-కుటుంబంలోని అందరూ ఆరోగ్యంగా ఉంటారు**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-గంభీరావుపేట లో అంగన్వాడీ కేంద్రం ప్రారంభం**





**గంభీరావుపేట, నవంబర్ - 14( ప్రజా జ్యోతి )** గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు.అంగన్వాడీల్లో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలను, పోషకాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి చిన్నారికి సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చదవాలని, కేంద్రాల్లో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆటల్లో, చదువులో రాణిస్తారని వివరించారు.పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని, తినాలని, ఆడుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అంగన్వాడీలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుంటే మందులు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు. **ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన:**గంభీరావుపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్,నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవాన్నిపురస్కరించుకొని మూడు రోజులపాటు సాంస్కృతిక, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు,నాటికలు,క్విజ్, డ్రాయింగ్ పోటీలువంటివిభిన్న కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలఆవరణ ఆనం దోత్సాహాలతో మార్మోగింది. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, "పిల్లలు దేశ భవిష్యత్తు. వారిలోని ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతను పెంపొందించడం మనఅందరి బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమం ముగింపులోవిజేతలకుబహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుశిక్ష

**సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ హెచ్చరించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 57 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా వారిని శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టారు. 57 మంది కి మొత్తం 1,18,000/- రూపాయలు జరిమానాలు విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.

## అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**-ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్**

**-సిరిసిల్ల మానేరు తీరంలో అవగాహన సదస్సు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్- 14 (ప్రజా జ్యోతి ):** అవగాహనతోనే




వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ పొందవచ్చని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు.కమ్యూనిటీ అవేర్ నెస్ లో భాగంగా భారత ప్రభుత్వం, హోమ్ శాఖ ఆదేశాల మేరకు ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ ఆద్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలో మాక్ డ్రిల్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విహారయాత్ర లకు వెళ్లే పర్యాటకులు, సరదాగా నదీ తీరాల్లో విహరించే వారు, ఈత రాని వారు నీళ్ళల్లో మునిగి పోయినప్పుడు డ్రిల్ చూపించిన విధంగా చేస్తే ప్రాణాలు ఎలా కాపాడుకోవచ్చో వివరించారు. వరదలు సంభవించినప్పుడు, ఆకస్మాతుగా నీరు పట్టణాలు, గ్రామాల్లోకి వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న ఖాళీ బాటిల్స్, క్యాన్స్, థెర్మాకోల్ షీట్స్, ప్లాస్టిక్ బిందెలు ఎండిన కొబ్బరి బొండాలు మొదలగునవి ఉపయోగించి నీటిలో తెలియాడే పద్దతులు తెలియజేశారు. నీటిలో మునిగి పోతున్న వ్యక్తి ని ఎలా లాక్కు రావాలి అని వివిధ పద్దతులలో చూపించారు. బయటకు తీసుకు వచ్చిన వ్యక్తికి సీ పీ ఆర్, కృత్రిమ శ్వాస ఎలా కల్పించాలి, నీరు ఎలా బయటికి రప్పించాలో ప్రాక్టికల్ గా చూపించారు.అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఆపద సమయంలో ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అవగాహన పొందిన వారు తమ కుటుంబ సభ్యులు, సమీప ప్రజలకు వివరించాలని పిలుపుఇచ్చారు. చాలా చక్కగా మాక్ డ్రిల్ చేసిన ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ గౌతం, జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఏఓ అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, అధికారులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## 260 గ్రాముల గంజాయి పట్టివేత

**కరీంనగర్ క్రైం,నవంబర్ 14,ప్రజాజ్యోతి:**260 గ్రాముల గంజాయిని



అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురుని శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరుపల్లి ,బొమ్మకల్ వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనిపించారు,వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి మోటార్ సైకిల్ లో కవర్లో 260 గ్రాముల గంజాయి లభించింది,పట్టుబడిన వారిలో దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల చరణ్,గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి లోకేష్,మరో మైనర్ బాలుడు ఉన్నారు,ఈ తనిఖీల్లో పాల్గొన్న యస్ఐ ఏ. లక్ష్మా రెడ్డి,మహిళ సిబ్బందిని రూరల్ ఎసిపి విజయకుమార్ అభినందించారు,.

# ఎం .ఎల్ .ఏ గా. నవీన్ యాదవ్ విజయం పట్ల కాంగ్రెస్ సంబరాలు

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 14. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ .మండల కేంద్రంలో ని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. జూబ్లీ ఎన్నికల్లో. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి. నవీన్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల. శుక్రవారం రోజున. స్వీట్లు పంచి .బాణా సంచ పేల్చి సంబరాలు. జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్%ొ%మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. సింగిల్విండో చైర్మన్ చదువు .రామచంద్రారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన



వీణ సదయ్య. మాజీ ఎంపీటీసీ లు %ొ% పొట్యాల మొండయ్య. బంగారు లావణ్య రమేష్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు. ఎం.డి .రహీం ఖాన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేణ శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు. అల్లం .దేవేందర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానకొండూర్ లో బిజెపి నాయకుల సంబురాలు

## టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

**మానకొండూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి కి 200 కు పైగా సీట్లు గెలుచుకోవడాన్ని హర్షిస్తూ శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో మానకొండూరు పల్లె మీద చౌరస్తాలో గెలుపు సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిబిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ బీహార్ ఎన్నికలలో 200 కు పైగా సీట్లు సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా బీహార్ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ



నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, నాయకులు వంగల ఆంజనేయులు, మీస రమణయ్య, గాడిచర్ల భూమయ్య, నందగిరి బలరాం,తాడూరి కిరణ్ రెడ్డి, కొండ్ర సురేష్, వైద వైదిక్ రావు, రావుల వెంకటరాజం, మారం సంపత్,నడిగొట్టు శ్రీకాంత్, మీస రాజేష్, కాల్వ సురేష్, అజయ్, పోచయ్య, పాల్గొన్నారు.

# మధుమేహంపై అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 14:** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు రాఘవపూర్ లో అవగాహన కార్యక్రమాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ గారి నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ మాట్లాడుతూ, మధుమేహం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్లఅప్రమత్తంగాఉండటంఅత్యంతవసరమనిపేర్కొన్నారు.“ఆరోగ్యకరమైన రేపటి కోసం ం కలిసికట్టుగా అవగాహన , కార్యాచరణతో మధుమేహాన్ని జయించుదాం” అన్న నినాదంతో, మధుమేహ నియంత్రణ, నివారణ , చికిత్సపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ పలు కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు.జనాభా మొత్తం ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించేందుకు మధుమేహంపై సమగ్ర జాగ్రత్తలు, సరైన ఆహారపు అలవాట్లు, నియమిత వ్యాయామం , కాలానుగుణ ఆరోగ్య పరీక్షలు అత్యంత కీలకమని ఆమె అన్నారు.అదేవిధంగా, అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు




మరియు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, మధుమేహం నిర్ధారణ అయిన వారికి తగిన మందులు ఉచితంగా అందించబడతాయి అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ, రాగినేడు వైద్య అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, రాఘవపూర్ వైద్య అధికారి డాక్టర్ మమత, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ టి. రాజేశం, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బి యన్ రావు ఫౌండేషన్ సహాయంతో ఉచిత మోకాలు కీలు మార్పిడీ




**కరీంనగర్ టౌన్, నవంబర్ 14( ప్రజాజ్యోతి):** మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన స్వరూప(63) చాలా రోజులుగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ గత ఏడాది నుండి డాక్టర్ బి యన్ రావు వద్ద మోకాళ్ళ నొప్పుల కు వైద్యం చేయించుకుంటుంది. మోకాళ్ళ నొప్పి ఎక్కువ కావడంతో ఆమెకు మోకాలు కీలు మార్పిడీ చేయించుకోవాలని డాక్టర్ బి ఎన్ రావు సూచించారు. అయితే అంతా ఆర్థిక స్తోమత లేదని పేషంట్ స్వరూప చెప్పడంతో బి యన్ రావు ఫౌండేషన్ సహాయంతో ఈ నెల 10న నగరంలోని ఆదర్శ ఆసుపత్రిలోడాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో ఉచితంగా ఎడమ కాలు కీళ్ల మార్పిడి చేయించారు. ఆదర్శ ఆసుపత్రి సిబ్బందికి డాక్టర్ బి యన్ రావు ధన్యవాదాలు తెలిపారు

# సింగరేణి భూ సేకరణపై కలెక్టర్ సమీక్ష



**రామగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** సింగరేణి భూ సేకరణ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. రామగిరి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ సింగరేణి పెండింగ్ భూ సేకరణపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. బుధవారం పేట, రామయ్యపల్లి, ఆదివారం పేట గ్రామాలలో సింగరేణికి అవసరమైన భూముల వివరాలు అందిన నేపథ్యంలో, ఎస్‌డిసి, ఎంపిడిఓ, తహసిల్దార్, సింగరేణి సంస్థ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రామగిరి మండల పరిధిలో జాతీయ రహదారికి సంబంధించిన పెండింగ్ పరిహారం చెల్లింపులను వెంటనే పూర్తిచేయాలని కూడా అధికారులు ఆదేశించారు. సమీక్షలో మంథని రేవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, రామగిరి తహసిల్దార్ సుమన్, ఎంపిడిఓ శైలజారాణి, ఎంపిఓ దేవరకొండ ఉమేష్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నగర్ లో ఉచిత వైద్య శిభిరం




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 14 ( ప్రజాజ్యోతి ):** బాలల దినోత్సవం పురస్కరించుకొని శాంతినగర్ లో పోకల భవాని మరియు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సరయు హాస్పిటల్ సహకారంతో డాక్టర్ టి రవళి మరియు డాక్టర్ టి సాయికుమార్ పర్యవేక్షణలో శాంతినగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మహిళలకు మరియు పిల్లలకు వైద్య పరీక్షలు చేసి తగు మందుల పంపిణీ చేశారు బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలలకు మంచి వైద్యం అందించాలనే సదుద్దేశంతో ఇటీ సదుద్దేశంతో ఇట్టి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది అలాగే మహిళలందరికీ వైద్య పరీక్షలు చేసి తగు మందులు అందించడం జరిగినది కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ పి రవళి డాక్టర్ పి సాయికుమార్ గార్లకు కృతజ్ఞతలు అలాగే ఇట్టి కార్యక్రమంలో పాలుపంచుకున్న శాంతినగర్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు.. అడప సంతోష్ వడ్నాల శేఖర్ బాబు వెలిశాల అభినయ్ కొంపెల్లి విజయ్ రామారావు సోమిశెట్టి పూజిత చోడబోయిన కౌసల్య కమటం మంజుల చెవిటి మల్లీశ్వరి సువర్ణ సౌజన్య రూప మహిళా బృంద సభ్యులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు

**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో



గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ ను అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తన విజయంలో భాగస్వామ్యమైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి నవీన్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి లక్ష్యం చేరాలి

- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు అందిస్తాం
- మార్కెట్ కు అనుగుణంగా ముందుకు వెళ్లాలి
- అందరూ భీమా పథకాలలో చేరాలి-సిరిసిల్ల జిల్లా కేంద్రంలో యథావిధిగా చేనేత జౌళి శాఖ కార్యాలయం సేవలు
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పై సమీక్ష సమావేశం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 14 (ప్రజాజ్యోతి):** మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి యూనిఫాం చీరల క్లాత్ ఆర్డర్ లక్ష్యం చేరాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేనేత జౌళి శాఖ అధికారులు, వస్త్ర పరిశ్రమ కార్మికులు, ఆసాములు, యజమానులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళా శక్తి యూనిఫాం చీరల క్లాత్ ఆర్డర్ కేటాయింపు, ఉత్పత్తిపై మాక్స్ సొసైటీలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్ ప్రకారం వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఈ నెల 24 వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని ఆర్డర్లు అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే పరిశ్రమ బాధ్యులు సైతం మార్కెట్ ఆర్డర్లు పొందేలా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్మికుల విజ్ఞప్తి మేరకు ఐ డీ ఓ సీ లో ఉన్న చేనేత జౌళి శాఖ కార్యాలయం సిరిసిల్లలోని కార్యాలయానికి తరలిస్తామని తెలిపారు. వస్త్ర పరిశ్రమలోని వారందరూ నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాల్లో నమోదు కావాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనలో నమోదు కావాలని కోరారు. దీంతో వారి కుటుంబాలకు ఎంతో భరోసాగా ఉంటుందని, ఈ నెల 18, 19 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు పెట్టి అర్హులందరిని చేర్పించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కింద అమలు అవుతున్న పథకాల పూర్తి సమాచారం, సబ్సిడీ వివరాలతో కూడిన పంప్లేట్లు సిద్ధం చేసి, వస్త్ర పరిశ్రమ వారికి అందించాలని సూచించారు. ఆధునికత పై అవగాహన పెంచుకొని, నూతన పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని పేర్కొన్నారు.విద్యుత్, పాత బకాయిల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. సమావేశంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, డీఆర్డీఓ శేషాద్రి, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది, వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి దేశ పౌరులు

**-జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) నవంబర్ 14:** శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించగలుగుతారని, పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన శ్రద్ధ వహించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని అన్నారు. జీవితంలో బాల్యం ఎంతో గొప్పదని, ఇప్పటి నుంచే తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పించి, మంచి విద్యను అందిస్తే వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన, జమున, నర్సింగ్, సీనియర్ అసిస్టెంట్ సామంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పాలన

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**-ధర్మారం మండలం నంది మేడారంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 14:** రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ధర్మారం మండలం నంది మేడారంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నంది మేడారం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల, లైన్ల షిఫ్టింగ్ కోసం 36 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామ సమాఖ్య మహిళా సంఘాల కోసం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల మంజూరు చేశామని, అంగన్వాడి భవన నిర్మాణం కోసం 11 లక్షలు మంజూరు చేసామని, తన దగ్గర ఉన్న స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి అదనంగా మరో 5 లక్షలు నుంచి 10 లక్షల వరకు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నంది మేడారం గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని అందులో అవసరమైన సిబ్బంది, పరికరాలు త్వరగా ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు ప్రారంభిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతును రాజు చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని , రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ , రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఉగాది నుంచి రేషన్ లో సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సోంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, విద్యుత్ లైన్ తరలింపు కోసం 36 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి రెగ్యులర్ గా బిల్లులు పడుతున్నాయని , చాలామంది లబ్ధిదారులు ఇండ్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించడం లేదని, ఇండ్లు మంజూరైన వారు త్వరగా గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17% తేమ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రాత్రి సమయంలో ధాన్యం పై కవర్లు కప్పాలని కలెక్టర్ సూచించారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యాన్ని 24 గంటలలో కొనుగోలు చేసే రైస్ మిల్లులకు తరలిస్తున్నామని అన్నారు.అనంతరం మంత్రి నంది మేడారం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ధర్మారం మండలానికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్ లో ఉన్న పనుల, అవసరమైన నిధుల గురించి, మంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, డీసీపీ కరుణాకర్, విద్యుత్ శాఖ సూపర్ండెంట్ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూనరేందర్ గౌడ్ శ్రీ రాజరాజేశ్వరుని కృపతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, బీసీ సమాజానికి ఎనలేని సేవలు అందించాలని కోరుకున్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిసిసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, నియోజకవర్గ యువత అధ్యక్షుడు మొగిలి కర్ణాకర్, యూత్ అధ్యక్షుడు గుండారు గౌస్కర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్, బోయిన్పల్లి మండల అధ్యక్షుడు దయ్యాల రాజశేఖర్, రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం , మొగిలిపాలెం రవి, నక్క కొమురయ్య తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భేటీ



**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై రేవంత్ రెడ్డికిశుభాకాంక్షలు తెలిపి, సంతోషాన్ని పంచుకున్నారు.

## సుల్తానాబాద్‌లో విజయోత్సవ సందడి

**- కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం**

**సుల్తానాబాద్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో సుల్తానాబాద్ పట్టణం విజయోత్సాహంతో మార్మోగింది. శుక్రవారం సాయంత్రం పట్టణ



కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకొని విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూనవీన్ యాదవ్‌కు లభించిన ఈ భారీ మెజార్టీ ప్రజల తీర్పు ఎంత స్పష్టంగా ఉందో చూపిస్తుంది. అభివృద్ధి నిష్పక్షపాత పాలన కోరే ఓటర్లు కాంగ్రెస్‌కు స్పందనగా ఈ విజయాన్ని అందించారు. అని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం. ప్రజల మద్దతు ఇప్పటికే స్పష్టమైంది. ఈ ఉప ఎన్నిక ఫలితం భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు దిశానిర్దేశం చేస్తున్నది. తెలియజేశారు.నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో భాగంగా స్వీట్లు పంపిణీ చేస్తూ, టపాకాయలు పేల్చి విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు పార్టీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ గాజుల రాజమల్లు మండల అధ్యక్షుడు చిలుక సతీష్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ దామోదర్ రావు పన్నాల రాములు పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్ అమీర్ శెట్టి తిరుపతి సాయిరి మహేందర్ ఉస్తం గణేష్ మండల రమేష్ అన్నమనేని కొండలరావు వర్గినేని సాగర్ రావు వలస నీలయ్య చింతల రాజు రఫీక్ గోస్కుల సదయ్య ఫారుక్ తొర్రి కొండ ప్రభాకర్ మింగని శ్రీనివాస్ అమీర్ శెట్టి రాజలింగం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజన్ హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్,నవంబర్ 14,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ విజన్ హై స్కూల్ లో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన భారతదేశంలోని వివిధ రాష్ట్రాల యొక్క వేషధారణ ఎంతగానో ఆ కట్టుకుంది.విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ మన భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చిల్డ్రన్స్ డే ను జరుపుకోవడం జరుగుతుందన్నారు,నెహ్రూ గొప్పతనాన్ని, వారికి పిల్లల పట్ల ఉన్న ప్రేమను పిల్లలకు వివరిస్తూ. విద్యార్థిని విద్యార్థులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాలడైరెక్టర్‌సందవేణివెంకట్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయునిఉపాధ్యాయులు ు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# మోడీ ఫ్యాక్టర్ - డబుల్ ఇంజన్ సర్కార్

**బీహార్ విజయం దేశమంతా కాషాయం శోభ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పట్టణ మండల శాఖ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో భానసంచ పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న ఫలితాల్లో మొత్తం 243 సీట్లకు గాను 200 కి పైగా సీట్లలో ఎన్డీయే కూటమి ముందంజలో ఉండగా, మహా కూటమి 36 సీట్లకు పరిమితమైంది అన్నారు. కాంగ్రెస్ 60 సీట్లలలో పైగా పోటీ చేయగా కేవలం ఒక్క సీటులో మాత్రమే ముందంజలో ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి ఎన్డీఏ కూటమి ముందంజలో దూసుకుపోతున్నది. బీహార్ విజయంతో దేశమంతా కాషాయం శోభతో మెరుస్తుంది. బీహార్ విజయానికి కూడా అదే జోష్ కి నిదర్శనం. ఈ విజయంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికల లో ఇండియా కూటమి చారిత్రాత్మక విజయం నమోదు చేయబోతుంది.తేజస్వి యాదవ్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమికి ఈ ఫలితాలు పెద్ద షాక్‌నిచ్చాయి. ఈ కూటమి 36 సీట్ల మార్కును కూడా దాటడానికి నానా తంటాలు పడుతోంది. పోల్ సర్వేలు మహాఘట్‌బంధన్‌కు గరిష్ఠంగా 118 సీట్ల వరకు రావొచ్చని ఎగ్జిట్ పోల్స్ ద్వారా అంచనా వేశాయి. కానీ ఘోర పరాజయం వైపు పయనిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఈ గణాంకాల ప్రకారం ఇప్పుడు ఈ కూటమి 36 సీట్లకు పరిమితమైంది. **మోడీ ఫ్యాక్టర్ - డబుల్ ఇంజిన్ సర్కార్:**బీహార్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చరిష్మా ఈసారి బాగా పనిచేసింది. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ జరిగిన కొన్ని రోజులకే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ.. బీహార్ గడ్డపై నుంచే ఉగ్రమూకలకు బలమైన సందేశం పంపించారు. భారతీయుల రక్తం కళ్ళ చూసిన వాళ్లను విడిచిపెట్టబోమంటూ వార్నింగ్ ఇచ్చారు. బుద్ధ భూమి బీహార్ నుంచే ఉగ్రవాదులపై యుద్ధాన్ని ప్రకటించారు మోడీ. ఇది ఓటర్లలో పాజిటివ్ సెంటిమెంట్ ను రగిల్చింది. బీజేపీ అంటేనే అభివృద్ధి అనే నినాదాన్ని బీహార్ లో గల్లీగల్లీకి తీసుకెళ్లారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే అభివృద్ధిని



ఎలా పరుగులు పెట్టిస్తామో చేసి చూపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో బీహార్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి. విద్య, వైద్యం మెజార్టీ ప్రజలకు చేరువైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ తో పాటు మోడీ గ్యారెంటీ అన్న హామీలు ఎన్డీయేపై ఓట్ల వర్షం కురిపించాయి.ఉత్కంఠగా సాగిన హైవోల్టేజ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి మరోసారి జయభేరి మోగించింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను నిజం చేస్తూ బీహార్ ఓటర్లు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు. కాంగ్రెస్, ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ ను బీహార్ ప్రజలు తిరస్కరించారు. ఓవైపు వివాదాస్పద ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, మరోవైపు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఫ్యాక్టర్, ఇంకోవైపు కుల రాజకీయాలు,వీటన్నిటి నడుమ సాగిన పోరులో చివరకు ఎన్డీయే కూటమి విజయం సాధించింది అన్నారు. రాబోయే పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఈదే జోష్ తో సాధించి కాషాయ మయంతో ఆ రాష్ట్రం లో విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్ జిల్లా కార్యదర్శి శివంగరి సతీష్ నల్ల మనోహర్ రెడ్డి కావేటి రాజగోపాల్ రాజం మహంత కృష్ణ మోర మనోహర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్ పురెల్ల రాజేశం పిట్ట వినయ్ మంతెన కృష్ణ గాదసి సతీష్ పోగుల రాజు రేవెల్లి సందీప్ కుక్క వంశీ అఖిల్ ఆనందరావు మణిదీప్ చందు రాకేష్ వంశీ నాని సాయి లక్కీ అఖిల్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తే ఉద్యమాలు తప్పవు

**- బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్**



**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో జరుగుచున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ముందు బీసీల ధర్మపోరాట దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య మాట్లాడుతూ తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా,చట్టబద్ధంగా , శాస్త్రీయంగా అమలు చేయాలని, రిజర్వేషన్లు అమలయ్యాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పార్టీ పర రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలన్న ఆలోచన విరమించుకోవాలని, కోర్టుల్లో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేసి రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధించాలని కొండ దేవయ్య అన్నారు. ఉభయసభల్లో స్థానిక ఎన్నికలకు సంబంధించిన, విద్య, ఉపాధి, ఉద్యోగాలల్లో రిజర్వేషన్లకు చెందిన రెండు బీసీ బిల్లులు బిల్ నెంబర్ 3, బిల్ నెంబర్ 4 లను మార్చి 27 న అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు సుమారు 8 మాసాలు గడుస్తున్నపటికి బిల్లులు ఆమోదించక పెండింగ్లో ఉంచడం బాధాకరమన్నారు.అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ డిసెంబర్ 1 న ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి చెందిన ఇరుపార్టీల జాతీయ ఎంపీలు 16 మంది, ఇతర రాజ్యసభ సభ్యులు ఉభయసభల్లో ప్రశ్నించాలని, ఉభయ సభలను స్తంభింపజే యాలని, అవసరమైతే బీసీ జేఏసీ నేతలతో, అఖిలపక్షంతో ఢిల్లీని దిగ్బంధించైన రిజర్వేషన్లను సాధించాలని నరేందర్ ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల పోరాటం ఏ వర్గానికి, ఏ పార్టీలకు, ఏ మతానికి వ్యతిరేకం కాదని,జనాభా దామాషా ప్రకారం బీసీ హక్కులకై,బీసీల వాటా - కోటా కొరకు,బీసీల ఆత్మ గౌరవం కొరకు చేస్తున్న పోరాటమని, రిజర్వేషన్లు సాధించేంత వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో బీసీ సంఘాల నేతలు, జేఏసీ నేతలు అఖిలపక్షం నేతలు తుపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్, రంగు రామాగౌడ్, నేరెళ్ళ అనిల్ గౌడ్, కూరగాయల మల్లేశం, కూరగాయల కొమురయ్య, మారం కుమార్,కొండ కనుకయ్య, లింగంపల్లి దేవయ్య, నేరెళ్ల నర్సయ్య, వాసం మల్లేష్ బి యాదవ్, ఉయ్యాల భూమయ్య గౌడ్, కనపర్తి సుధాకర్, జాప ప్రసంగి, చేపు హేలపతి, బుర్ర దశ గౌడ్, ముద్రకోల నర్సయ్య, గణేష్, నగేష్, లింబాద్రి, మ్యాణ రాజేష్, శ్రీధర్, కుంభం రవీందర్, కనపర్తి హన్మాన్లు, ఒన్నారపు దేవయ్య, దండ్ల జంపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు...మధుర నగర్ లో సంబరాలు



**గంగాధర ప్రతినిధి నవంబర్ 14(ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మంగళవారం గెలుపొందగా...గంగాధర మండల కేంద్రంలోని మధుర నగర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ నేతలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ప్రజలు నవీన్ యాదవ్ ను గెలిపించారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్బో స్కూల్లో ఘనంగాబాలల దినోత్సవ వేడుకలు




**రామగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం కల్వచర్లలోని రెయిన్బో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్సింగ్ షో ఆకట్టుకుంది. అలాగే ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జోష్‌గా సాగి విద్యార్థుల నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్, ప్రతి సంవత్సరం నవంబర్ 14న పండిత జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం నిర్వహిస్తామని అన్నారు. చాచా నెహ్రూ పిల్లలపై చూపిన ప్రేమ, వారి కోసం చేసిన కృషిని విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేడుకలకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ఘన విజయం ముస్తాబాద్‌లో ఉత్సవాల సంబరాలు

## ఏళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల భారీ సంబరాలు



**ముస్తాబాద్, నవంబర్ 14( ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చారిత్రాత్మక విజయం సాధించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ విజయోత్సాహం ప్రభావం ముస్తాబాద్ ప్రాంతాన్ని కూడ అలుముకుంది. శుక్రవారం ముస్తాబాద్‌లో ఏళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఉదయం నుంచే పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. నవీన్ యాదవ్ ఆధిక్యంలో ఉన్నట్టు సమాచారం అందిన నాటినుంచే ముస్తాబాద్ కేంద్రంలో కార్యకర్తలు గుంపులు గుంపులుగా చేరుకున్నారు. తుది ఫలితాలు వెలువడగానే ఆ ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. పట్టణంలోని ముఖ్య రహదారులపై కార్యకర్తలు డప్పులు మోగిస్తూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఏళ్ల బాల్‌రెడ్డి నేతృత్వంలో పటాకులు కాల్చి, ఆపై ఒకరినొకరు మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పార్టీ జెండాలతో ప్రాంతం మొత్తం కళ్లకు కట్టినట్లుగా అలంకరించబడింది. యువతరం పెద్ద సంఖ్యలో పాల్గొనడం వేడుకలకు మరింత జోష్‌ని తీసుకొచ్చింది.ఈ సందర్భంగా ఏళ్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్ కి ఇచ్చిన ఈ గొప్ప తీర్పు అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనం. ప్రజల కోసం ఆయన చేస్తున్న పోరాటం, పట్టుదల, సేవాభావానికి ఇది ప్రతిఫలం. ముస్తాబాద్ నుంచి మా తరపున నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము” అని పేర్కొన్నారు.ఈ విజయం కార్యకర్తల కష్టానికి, పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం. ప్రజలు కోరుకున్న మార్పు ఇది. ముందునుంచే ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం” అని చెప్పారు.కాంగ్రెస్ మండల నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు, మహిళా నాయకులు, స్థానిక పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంబరాలు సాగినంతసేపూ ముస్తాబాద్ కేంద్రం ఉత్సాహంతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమం అనంతరం పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెలు శ్రీనివాస్ గౌడ్ యూత్ నాయకులు రంజాన్ నరేష్ మిడిదొడ్డి భాను ఎదునూరి భానుచందర్ విజయ్ రెడ్డి శీల ప్రశాంత్ ఐచ్చిరెడ్డి బాల్రెడ్డి చికోడు రమేష్ నాయకులు ర్యాలీగా ముస్తాబాద్ చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా ప్రధాన వీధుల గుండా వెళ్లి ప్రజలకు నమస్కారం తెలిపారు. వివిధ వర్గాల ప్రజలు నాయకులను ఆపి అభినందనలు తెలియజేయడం విశేషం.ముస్తాబాద్ మొత్తం నవీన్ యాదవ్ విజయంతో సందడి సందడి గా మారి ఒక రోజు మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది.అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెలి శ్రీనివాస్ గౌడ్ యూత్ నాయకులు రంజాన్ నరేష్ . మిడిదొడ్డి భాను, ఎదునూరు భానుచందర్, విజయ్ రెడ్డి. శీల ప్రశాంత్, ఉచ్చిరెడ్డి బాల్రెడ్డి, చికోడు రమేష్, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేదునూర్ లో సైకిల్ ల పంపిణి



**తిమ్మాపూర్ నవంబర్ 14 ( ప్రజాజ్యోతి ):** మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను శుక్రవారం నేదునూర్ పాఠశాల లో బీజేపి నాయకులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి మాట్లాడుతూ మండలం లోని అన్నీ పాఠశాల లకు సైకిల్ ల పంపిణి జరిగిందని తెలిపారు.రవాణా సౌకర్యం లేని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బండి సంజయ్ పిల్లలకు సైకిల్ ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారని పేర్కొన్నారు.మంచిగా చదువుకొని పాఠశాల కు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావడమే బండి సంజయ్ మీనుంచి ఆశించేదని పిల్లలతో పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ పిల్లలకు పెన్నులు,పరీక్ష ప్యాడ్ లను అందించారు.హెచ్ ఎం లక్ష్మణ్ రావు, పాఠశాల సిబ్బంది,సీనియర్ బీజేపి నాయకులు కరివేద లక్ష్మారెడ్డి,మేడిపల్లి జనార్దన్ రెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కోరెపు లక్ష్మణ్,బూత్ అధ్యక్షులు వర్ర దేవేందర్ రెడ్డి,బండి స్వామి,మారం శివకుమార్,నీలం మహిపాల్ రెడ్డి,శ్రీకాంత్, మల్లెత్తుల చందు,శ్రీకాంత్, మేడిపల్లి నారాయణ రెడ్డి,నీలం మనోహర్ రెడ్డి బూర సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీఆర్పీ జిల్లా అధ్యక్షుడిగా కాసిపేట ఉదయ్ నియామకం

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ 14:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని శుక్రవారం ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు,మంథని ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్ ని జిల్లా అధ్యక్షుడిగా,సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చల్ల సాయి కృష్ణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ ప్రకటించింది.గతంలో తీన్మార్ మల్లన్న టీమ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు,పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉదయ్‌కి ఉంది.ఆయనకు ఈ కీలక పదవి కట్టబెట్టడం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన కాసిపేట ఉదయ్,తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టి.ఆర్.పి వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రత్యేక కార్యాచరణతో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా మండల స్థాయి కమిటీలతోపాటు సభలు,సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి,అడ్లూరి గంగారం,శివ దాస్,పోల్ దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాస్ గౌడ్,భూపెల్లి ప్రసాద్,బెజ్జంకి రమేష్,కందికట్ల రమేష్,మారుతి,మురళి, సాయి,ప్రవీణ్,నర్ల శ్రీనివాస్,నర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## బీఐఈ ప్రత్యేక అధికారి ఆకస్మిక సందర్శన



**మల్లాపూర్ నవంబర్ 14, ప్రజాజ్యోతి:** మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను బీఐఈ ప్రత్యేక అధికారి వి.రమణ శుక్రవారం అనూహ్యంగా పరిశీలించారు. తరగతి గదులు, ప్రాక్టికల్స్ విభాగం,యోగా%-%క్రీడా సదుపాయాలను స్వయంగా సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాక్టికల్స్, యోగా, ఆటలు అత్యంత అవసరమని పేర్కొన్న ఆయన, వాటిని మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణతో కలిసి అభివృద్ధిపై చర్చించారు.

## జ్యోతి హై స్కూల్ లో బాలల దినోత్సవం సందర్భంగాసెల్ఫ్ గవర్నెన్స్ డే

**జగిత్యాల టౌన్, నవంబర్14, ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీలో బాలల దినోత్సవంను పురస్కరించుకొని, సెల్ఫ్ గవర్నెన్స్ డేను హర్షాతిరేకాలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ ప్రధాన్యాత, బాధ్యతా భావం



పాఠశాల పరిపాలనపై అవగాహన పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని విశిష్టంగా జరుపుతున్నారు అలాగే ఈ సంవత్సరం కూడా పిల్లలతో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు శిక్షకులు నిర్వాహకుల పాత్రలను పోషించి, అసెంబ్లీ నిర్వహణ, తరగతి బోధన, పాఠశాల విధానాలు, క్రమశిక్షణ పర్యవేక్షణ వంటి బాధ్యతలను అత్యంత క్రమశిక్షణగానిర్వహించారు.విద్యార్థుల నాయకత్వ నైపుణ్యాలు, నిర్ణయ సామర్థ్యాలు మరింత వెలుగులోకి వచ్చాయి. తదుపరి డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ బాలల దినోత్సవం అంటే కేవలం వినోదం మాత్రమే కాదు, విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత,స్వయం నియంత్రణ పెంపొందించే ఒక ముఖ్యమైన వేదిక. సెల్ఫ్ గవర్నెన్స్ డే ద్వారా పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి సహజ సిద్ధమైన అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సృజనాత్మక కార్యక్రమాలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు శ్రీధర్ రావు మౌనిక రావు అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గోల్డెన్ విజన్ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ

**జగిత్యాల టౌన్, నవంబర్14, ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణములోని చిలుకవాడలో గల గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ యందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు



అందచేశారు ఈ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేసి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారత భవిష్యత్తు కాబట్టి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని దానికోసం ఇష్టంతో కష్టపడి విజయాన్ని అందుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగాబాలల దినోత్సవ వేడుకలు

### విద్యార్థులే" ఉపాధ్యాయులై బోధించిన రోజు

**గోదావరిఖని, నవంబర్,14 (ప్రజాజ్యోతి) :** పండిత్ జోహార్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్సింగ్ షో ఆకట్టుకుంది.10 తరగతి విద్యార్థులు 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు క్రింది తరగతులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయులుగా బాలాల దినోత్సవం సందర్భంగా ఆనందించారు. అనంతరం ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల నృత్యాలు అలరించాయి. బాలల దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్, శైలజ తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ ముందుగా కృష్ణవేణి హయానా స్కూల్ తరపున పట్టణ చిల్డ్రన్స్ కు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు



మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం నిర్వహిస్తామని అన్నారు. చాచా నెహ్రూ పిల్లలపై చూపినప్రేమ,వారికోసంచేసినకృషిని విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. ఆట పాట లలో గెలుపొందిన విద్యార్థులకు, ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు.

## బిఆర్ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపు పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణుల సంబరాలు



బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపు పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు మాజీ మేయర్ సునీల్ రావు , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ విజయాన్ని చేకూర్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ , బీహార్ సీఎం నితీష్ కుమార్ నాయకత్వం పట్ల ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారని స్పష్టమైందని, ఆ విశ్వాసమే ఈ ఎన్నికల్లో చూపెట్టి ఘన విజయాన్ని చేకూర్చారని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ పట్ల, బిజెపిపై చేసిన విష ప్రచారం బెడిసి కొట్టిందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ నీ ఎవరు విశ్వసించలేదని, ప్రజలంతా ఎన్నికల్లో కాంగ్రెస్ ను చావు దెబ్బ కొట్టారని తెలిపారు. దేశంలో ఎన్డిఏ ప్రభంజనం మొదలై నేడు, తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. కాంగ్రెస్ కూటమి. మహా ఘటబంధన్ రోజురోజుకు దిగజారి పోతుందని , ఆ కూటమిలో ఉన్న పార్టీలన్నీ వరస పరాజయాలతో కొట్టుకపోయే పరిస్థితి వచ్చిందన్నారు.

## జూబ్లీహిల్స్ లో విజయంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**కథలాపూర్, నవంబర్ 14(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు జూబ్లీహిల్స్ ఓటర్లకు, పార్టీ విజయం కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కథలాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కాయితీ నాగరాజు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సీఎం రేవంత్ రెడ్డి, నవీన్ యాదవ్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ తోట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్



పుంద్ర నారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు వెలిచలా సత్యనారాయణ, బైరా దేవ్ యాదవ్, డైరెక్టర్లు ఆకుల శంకర్, జవాజి చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, లింగారావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ గెలుపు

### - అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

**మల్లాపూర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ డివిజన్‌లో యాదవ నేత నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మల్లాపూర్ మండల అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో భరతమాత కూడలిలో యువత బాణాసంచా పేల్చి, మిఠాయిలు వ ం చ ు క ు ని ష ు న ం గా న ం బ రా ల ు జరుపుకున్నారు.“నవీన్ గెలుపు యాదవ



సమాజానికి గౌరవాన్ని తీసుకువచ్చింది” అని మండల అధ్యక్షుడు సంఘ రాజన్న పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజగంగారం,మల్లేష్,రాజేందర్, మల్లయ్య,రాజేష్,కొమురయ్య, అనిల్,సంతోష్,సందీప్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల లో ప్రైవేట్ హాస్పిటల్స్ విచ్చలవిడి వ్యాపారంగర్భిణీ పేషంట్ ల నిలువు దోపిడీ

- మత్తు ఇంజక్షన్ నుండి మందుల వరకూ ముందే వసూళ్లు- తెల్ల కాగితంపై బిల్లులు.. ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఆసుపత్రుల్లో రేట్ల బోర్డులు లేకుండా ఇష్టారాజ్యంగా వసూలు- నిబంధనలు తేలిగ్గా తీసుకుంటున్న యాజమాన్యాలు.
- పట్టించుకోని ఆరోగ్య అధికారులు.- ఆవేదనలో రోగి బంధువులు.- చర్యల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు







**కోరుట్ల,నవంబర్ 14 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్స్ అన్యాయంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మెటర్నిటీ హాస్పిటల్స్‌లో గర్భిణీ స్త్రీల కుటుంబాలపై దోపిడీ సాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చికిత్స కోసం వచ్చిన మహిళల దగ్గర మత్తు ఇంజక్షన్, ల్యాబ్ ఫీజు, స్కానింగ్ ఛార్జీలు, ఆపరేషన్‌కు అవసరమైన మెడికల్ కిట్ బిల్లులను ముందుగానే వసూలు చేస్తున్నట్లు సమాచారం. నార్మల్ డెలివరీ అయినా, ఆపరేషన్ అయినా చివర్లో డిశ్చార్జ సమయంలో మాత్రం ఆసుపత్రి అధికారిక లెటర్‌ప్యాడ్‌పై కాకుండా తెల్ల కాగితంపై బిల్లు ఇస్తున్నారని రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని దాచిపెడుతున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అంతేకాక ఆసుపత్రిలో చికిత్స ఖర్చుల వివరాలు చూపే బోర్డులు లేకుండా నిర్వాహకులు తాము



చెప్పినదే చట్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగుతుండగా, ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. హాస్పిటల్‌లలో నిబంధనలు, రిజిస్ట్రేషన్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి దోపిడీలు నిర్భయంగా జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి చిన్న పరీక్షకే పెద్ద బిల్లులు వేస్తున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాలు పెంచితే ప్రజలు ఇలాంటి దోపిడీలకు గురికాకుండా ఉంటారుఅని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి, ఈ తరహా హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, సామాజిక సంస్థలు కోరుతున్నారు. అలాగే ప్రజల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ వైద్య సేవలకు నియంత్రణ అవసరమని అభిప్రాయపడ్డారు.ఇక ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే

# జ్యోతి హై స్కూల్ లో బాలల దినోత్సవం సందర్భంగాసెల్ఫ్ గవర్నెన్స్ డే

**జగిత్యాల టౌన్, నవంబర్14, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీలో బాలల దినోత్సవంను పురస్కరించుకొని, సెల్ఫ్ గవర్నెన్స్ డేను హర్షాతిరేకాలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ ప్రధాన్యాత, బాధ్యతా భావం పాఠశాల పరిపాలనపై అవగాహన పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని విశిష్టంగా జరుపుతున్నారు అలాగే ఈ సంవత్సరం కూడా పిల్లలతో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు శిక్షకులు నిర్వాహకుల పాత్రలను పోషించి, అసెంబ్లీ నిర్వహణ, తరగతి బోధన, పాఠశాల విధానాలు, క్రమశిక్షణ పర్యవేక్షణవంటిబాధ్యతలనుఅత్యంతక్రమశిక్షణగానిర్వహించారు. విద్యార్థుల నాయకత్వ నైపుణ్యాలు, నిర్ణయ సామర్థ్యాలు మరింత వెలుగులోకి వచ్చాయి. తదుపరి డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ బాలల దినోత్సవం అంటే కేవలం వినోదం మాత్రమే కాదు, విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత,స్వయం నియంత్రణ పెంపొందించే ఒక ముఖ్యమైన వేదిక. సెల్ఫ్ గవర్నెన్స్ డే ద్వారా పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా



ఎదగడానికి సహజ సిద్ధమైన అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సృజనాత్మక కార్యక్రమాలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు శ్రీధర్ రావు మౌనిక రావు అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు

**కోరుట్ల,నవంబర్ 14 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణంలోని గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పిల్లల పండుగగా జరుపుకునే సందర్భంగా, చిన్నారుల్లో ఆనందం నింపుతూ, వారి ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలకు పాఠశాలలు వేదికయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మజ్లిస్ అధ్యక్షుడు ఎం.ఏ. రఫీ, మాజీ మజ్లిస్ కౌన్సిలర్ రేష్మా ఫారజీన్ హాజరై పిల్లలతో పాటు ఉపాధ్యాయులను ప్రోత్సహించారు. పిల్లల భవిష్యత్తు గురించి మాట్లాడిన ఎం.ఏ. రఫీ నేటి తరం పిల్లలే రేపటి దేశాభివృద్ధికి



నాయకులు. వారికి సరైన విద్య, మార్గదర్శకత్వం, విలువలు అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. పిల్లలు సురక్షితంగా, సంతోషంగా ఎదగాలి అంటే అందరూ కలిసి కృషి చేయాలి అని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తూ, చదువు పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ హై స్కూల్ అడ్మినిస్ట్రేటర్ మీర్జా మునావర్ అలీ బేగ్, మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ముక్రం బైగ్ లు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతుల సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి లక్ష్మన్ కుమార్



**బుగ్గారం నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**
బుగ్గారం మండల కేంద్రం తో పాటుగా సిరికొండ గ్రామం లో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ శు క్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతు అనుకూల విధానాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని,రైతు చెమట చిందిస్తేనే దేశం ముందుకు సాగుతుంది.కనుక రైతుల పంటకు న్యాయమైన ధర అందేలా ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభిస్తోంది.మద్దతు ధర గ్రేడ్ ఏ క్వింటల్ 2389,సాధారణ రకం 2369 ఉన్నట్లు తెలిపారు. ధాన్యం తడిసినా, అవకతవకలు జరిగినా రైతులకు ఇబ్బంది కలగకుండా ఖచ్చితమైన పర్యవేక్షణ చేపడతాం అని భరోసా ఇచ్చారు.మంత్రి సూచనలతో, అధికారులు కేంద్రంలో తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే పరికరాలు, పారదర్శక రిజిస్ట్రేషన్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. గడిచిన సీజన్‌లోలాగా ఆలస్యాలు, చెల్లింపుల సమస్యలు లేకుండా చూడాలని వారు కోరారు.అంతకు ముందు మండల కేంద్రం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ ముత్యాల నల్ల పోచమ్మ లకు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన మంత్రి గారు స్పెషల్ ఫౌండ్ కింద 10లక్షలు కేటాయించినట్లు తెలుపుతూ ఇంకా 5లక్షలు ఇవ్వడానికి కూడా ఆలయ కమిటీ కి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో,అడిషనల్ కలెక్టర్ లత, సివిల్ సప్లయి అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, అధికారులు, సహకార సంఘ ప్రతినిధులు,నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుకు నిదర్శనం

**- జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల,నవంబర్ 14 ప్రజాజ్యోతి:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా కోరుట్ల పట్టణంలో విజయ సంబరాలు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు.మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. తర్వాత కార్గిల్ చౌరస్తాలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, వెంకటేశ్వర దేవాలయం వద్ద ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తూ, అభివృద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసింది. ఈ పథకాల ప్రభావమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు నవీన్ యాదవ్ గకి 24 వేల ఓట్ల భారీ మెజార్టీ ఇవ్వడానికి కారణం, అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**మేడిపల్లి, నవంబర్ 14, (ప్రజా జ్యోతి)** ...మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బాలల దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలునిర్వహించారు, ఈ సందర్భంగావిద్యార్థులు ఉపాధ్యాయులవేషధారణలో వివిధ తరగతులకు బోధించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లల ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ కుందారపు మహేందర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# నార్కోటిక్ డాగ్ బాంబు డిస్పోజల్ టీం తనిఖీలు

**మేడిపల్లి ,నవంబర్ 14, (ప్రజా జ్యోతి ):** జిల్లాలో భద్రత చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తమ సిబ్బంది, నార్కోటిక్ డాగ్ , బాంబు డిస్పోజల్ టీం తో కలిసి మేడిపల్లి లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు , మండల కేంద్రంలో గల పాన్ షాపులు, స్వీట్ హౌస్ లు, బస్టాండ్ ఏరియా టీ స్టాల్స్ రద్దీ గల ప్రదేశాలు అనుమానాస్పద వస్తువులు ప్యాకేజీలు సంచులు ,భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. పాన్ షాపులలో గంజాయి గుర్తించే జాగిలాలతో తనిఖీలు చేశారు,గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్ కు లేదా 100 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.



# 'ఆయిల్ పామ్' సాగుకు ముందుకు రావాలి

**కథలాపూర్, నవంబర్ 14(ప్రజాజ్యోతి):**
అధిక దిగుబడి, మంచి మద్దతు ధరతో గణనీయమైన లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు ఆదర్శ రైతులు ముందుకు రావాలని జిల్లా ఉద్యానవన అధికారి శ్యామ్ ప్రసాద్ కోరారు. శుక్రవారం మండలంలోని సిరికొండ గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట ఆర్థికంగా లాభదాయకమని తెలిపారు. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు రైతులు ముందుకు రావాలన్నారు. అయిల్ పామ్ పంటలు సాగు చేసి అ?ధిక లాభాలు పొందాలన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహంతో ఏడాదికి ఎకరాకు రూ.4200 చెల్లిస్తుందని ఒక ఆయిల్ పామ్ మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటుందని సబ్సిడీ పోను రైతులు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అలాగే ప్రభుత్వం రాయితీలతో కూడిన బిందు సేద్యం పరికరాలు అందజేస్తుందన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలపై ఆసక్తి పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్, లోహియా మేనేజర్ విజయ్ భరత్ , సీనియర్ ఇన్స్పెక్టర్ నిజామొద్దీన్, హెచ్ఈఓ అన్వేష్ , దేవేందర్, పాక్స్ సీఈఓ రాంప్రసాద్, పాక్స్ వైస్ చెర్మెన్ నరేష్ రైతులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో ముందు వరుసలో అబ్దుల్ అజీజ్

**- పుట్టినరోజు సందర్భంగా రక్తం దానం - తండ్రితో కూతురు కూడా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ**

**- దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు అజీజ్ రక్తదానం మిత్రుల అభినందనలు**

**కోరుట్ల నవంబర్ 14 ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా దివ్యాంగుల పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు, జిల్లా ఉన్నత స్థాయి వికలాంగుల కమిటీ సభ్యుడు అబ్దుల్ అజీజ్ తన జన్మదినం సందర్భంగా రోజున రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలన్న సందేశాన్ని అజీజ్ ఇచ్చారు. కార్యక్రమంలో అతడి కూతురు కూడా పాల్గొనడం విశేషం. పిల్లల్లో సేవాభావం పెంపొందించేందుకు ఇలా ప్రేరణ కల్పించడం మంచి అంశమని మిత్రులు అభినందించారు. అబ్దుల్ అజీజ్ సేవాభావంపై రశ్మిదర్ తేజ బీఈడ్%-%డీఈడ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేస్తే ఎంతో మందికి




ప్రాణదానం చేసే అవకాశం ఉంటుంది అని సహచర మిత్రులు ప్రశంసించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల) రాజ గౌడ్**

**జగిత్యాల ప్రతినిధి,నవంబర్14,ప్రజాజ్యోతిః**
జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆదేశించారు, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు, మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు.ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఉచితంగా ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలనీ కోరారు.ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన కొత్తవారిని ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చారు.ఆర్థిక పరమైన సమస్యలుంటే సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు.దశలవారీగా




ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎంపీడీవోలు,మున్సిపల్ అధికారులు, మండల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో మహిళలచే కుంకుమ పూజలు

**జగిత్యాల టౌన్, నవంబర్14, ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణములో ని నిజామాబాద్ రోడ్ లో గల చింతకుంట చెరువు సమీపంలో కోలువై వున్నశ్రీ సూర్య ధన్వంతరి శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2025 నవంబర్14, కార్తీక మాసం, శుక్ల పక్షం,శుక్రవారం దశమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు



వొడ్నాల లత, శ్రీనిజ, వసంత, నీరజ, రుచిత, రాజేశ్వరి, గంగమ్మ, యశోద,అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నూతన డిపిఓ పర్యటన

**మల్లాపూర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**
మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం నూతన జిల్లా పంచాయతీ అధికారి వై.రేవంత్‌పర్యటించారు.నర్సరీ,పల్లెప్రకృతివనం,వైకుంఠదామం, చెత్త వర్గీకరణ షెడ్,కంపోస్టు ఎరువు తయారీ కేంద్రం,అంగన్‌వాడి కేంద్రం,అవెన్యూ మొక్కల పెంపకం వంటి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పంచాయతీ పనితీరుకు సంబంధించిన గ్రామ పంచాయతీ రికార్డులను



పరిశీలించి,సేవల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు.ఈ పర్యటనలో డిఎల్ పిఓ సుదర్శన్,ఎంపీఓ జగదీష్,గ్రామ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# చలి పంజా..

## -ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిక

## -ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు తప్పనిసరి. - రాచకొండ శ్రీనివాస్ వైద్య నిపుణులు

**జగిత్యాల టౌన్, నవంబర్14, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజు రోజుకీ పెరుగుతూ ప్రజలను గజగజ వణికిస్తోంది. వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోవడం ఖాయం కానుందని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అసాధారణ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొన్ని జిల్లాలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌లోకి జారిపడే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. అంటే ఈ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువకు తగ్గి తీవ్రమైన చలి పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉంది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో రాత్రి వేళల్లో మంచు తేమ అధికమవుతుందని, ఉదయం నాలుగు గంటల సమయానికి చలి అత్యంత తీవ్రమైన స్థాయిలో నమోదవుతోందని అధికారులు వివరించారు. సాధారణంగానవంబ్ నెలలోపొడివాతావరణంకొనసాగుతుందని భావించినప్పటికీ, ఈసారి పరిస్థితి భిన్నంగా ఉందని గమనిస్తున్నారు. వాతావరణ పరిణామాల కారణంగా ఈ నెల 19వ తేదీ వరకు చలి తీవ్రత మరింత విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.చలి నుంచి రక్షణకు తప్పనిసరి జాగ్రత్తలుచలి కాలంలో మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అంశం ఉష్ణోగ్రతల తక్షణ మార్పులు. ఈ కాలంలో శరీరం తాపననునిలుపుకోవడం కష్టతరం అవుతుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు చలి ప్రభావానికి త్వరగా గురవుతారు. అందువల్ల వారు అత్యంత జాగ్రత్తగా ఉండాలి.రాత్రివేళలు మరియు ఉదయాన్నే బయటకు వెళ్లేటప్పుడు మందపాటి ఉన్ని దుస్తులు, జాకెట్లు, స్వెటర్లు, మఫ్లర్లు, గ్లోవ్స్, సాక్స్ తప్పనిసరిగా ధరించాలి.తల, చెవులు, ముక్కు, కాళ్లు వంటి భాగాలను వెచ్చగా కప్పుకోవడం వల్ల చలి ప్రభావం తగ్గుతుంది.దాహం తక్కువగా ఉన్నా కూడా శరీరంలో నీటి శాతం తగ్గకుండా తరచుగా గోరువెచ్చని నీరుతాగాలి.వ్యాధి నిరోధక శక్తిని పెంచే పండ్లు, ఆకుకూరలు, నిమ్మ, కమల, జామ, ఉసిరి వంటి విటమిన్ 'సి' సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం మంచిది.వేడి వేడి సూప్‌లు, టీ, కాఫీ, పాలు వంటి పానీయాలు శరీర తాపనను నిలుపుకుంటాయి.రాత్రిపూట గదులు మూసి వేసుకోవడం కన్నా స్వల్ప గాలి ప్రవాహం ఉండేలా చూడాలి, లేకుంటే కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు నిలిచిపోవడం వల్ల శ్వాస సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.గదిలో హీటర్ వాడే వారు అతి సమీపంలో ఉంచకూడదు. హీటర్ వాడినప్పుడు కనీసం ఒక కిటికీ కొద్దిగా తెరిచి ఉంచడం అవసరం.ఉదయాన్నే మంచు పట్టు సమయంలో పెద్దవారు బయటకు వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనదారులు హెల్మెట్‌తో పాటు ఫేస్ మాస్క్ వాడితే చలి గాలికి రక్షణ లభిస్తుంది.చలికాలంలో స్నానం చేయేటప్పుడు గోరువెచ్చని నీటినే వాడాలి. చల్లని నీటితో స్నానం చేయడం వల్ల జలుబు, దగ్గు, నిమోనియా, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు రావచ్చు.పిల్లలుపాఠశాలకువెళ్తున్నప్పుడు పూర్తిగా వెచ్చగాకప్పేదుస్తులుధరించిపంపాలి.ముఖ్యంగాతెల్లవారుజామున బయటకు వెళ్లే పిల్లలకు మఫ్లర్లు, స్వెటర్లు తప్పనిసరిగా ఉండాలి.ఆరోగ్య నిపుణుల వైద్య నిపుణులు చెబుతున్న దాని ప్రకారం చలి తీవ్రత ఎక్కువగా ఉన్న రోజుల్లో శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా తగ్గిపోతే "హైపోథర్మియా" అనే ప్రమాదకర పరిస్థితి రావచ్చని హెచ్చరిస్తున్నారు. ఇది ముఖ్యంగా వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, షుగర్ రోగులు, కిడ్నీ లేదా ఊపిరితిత్తుల సమస్యలతో ఉన్నవారిలో మరింత తీవ్రమవుతుంది. ప్రజలు ఈ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని నిపుణులు ఈ క్రిందివిధంగా సూచిస్తున్నారు.చలికాలంలో పిల్లలు, యువకులు, వృద్ధులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సినజాగ్రత్తలు



**1.పిల్లలు0-15సంవత్సరాలు**

పిల్లలు చలి ప్రభావానికి ఎక్కువగా గురవుతారు కాబట్టి తల, చెవులు, చేతులు, కాళ్లు కప్పేలా వారికీ వెచ్చగా ఉండే బట్టలు వేయండి మంచి స్వేట్టర్స్ వేయండి .పిల్లలని బయటికి తీసుకుని వెళ్లేటప్పుడు మఫ్లర్/క్యాప్ ఉపయోగించండి .పిల్లలలకి గోరువెచ్చని నీళ్లు ఎక్కువగా తాగించండి ,అలానే వేడి పాలు, టమాటో సూప్ ఇవ్వండి ,ఈ టమాటో సూప్ మనశరీరం లో చలిని తట్టుకునే శక్తిని ఇస్తుంది తక్కువ దాహం ఉన్నా కూడా క్రమంగా గోరువెచ్చని నీళ్లు తాగించాలి.వీరికి ఈ కలం లో జలుబు దగ్గు మాటి మాటికీ వస్తూ ఉంటాయి , కావున అజలుబు దగ్గు వచ్చినప్పుడు వెంటనే డాక్టర్ దగ్గరకి తీసుకువెళ్లి చూపించండి ,ఆ తగ్గుతుందిలే అని అశ్రద్ధ చేస్తే లోలోపల ఇన్ఫెక్షన్ పెరిగి ఆస్తమాగా మారె అవకాశం ఉంది . పిల్లలను చల్లని నేల మీద కూర్చోనివ్వకండి. పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఆడుకోనివ్వకుండా జాగ్రత్త గ చూసుకోండి .**2. యువకులు 16%-%40 సంవత్సరాలు)**ఃమన సోదరులు కొంచెం నిర్లక్ష్యంతో ఉండటం వలన అంటే ఆవే తగ్గిపోతాయిలే అని లైట్ తీసుకుంటారు . కానీ ఈ జలుబు, ఫ్లూ, అలర్జీలు వచ్చే అవకాశం ఎక్కువ. చాలా తక్కువ బట్టలతో బయటికి వెళ్లకుండా,చలి గాలి తగలకుండా మందపాటి స్వేటర్స్ లేదా మీరు ఎక్కువగా ఇష్టపడే హుడిఎస్ కొంచెం మందం గా ఉండేవి కొనుక్కుని వేసుకొండి ఉదయం జిమ్ వ్యాయామం చేయండి వ్యాయామం చేసాముగా ఏమికాదులే అని చెమట తుడిచి వేసుకుని చల్లని గాలిలోకి వెళ్లకండి.గోరువెచ్చని నీళ్లలో నిమ్మకాయ ఒక చెక్క కలుపుకుని రోజు తాగండి మీ ఆరోగ్యం మస్తుగా ఉంటుంది .గోరువెచ్చని వేడి నీటిని తాగండి నీరు తక్కువ తాగటం వలన ఢీ హైడ్రేషన్ వచ్చి శరీరం పొడిబారిపోతుంది ఎంత నీరు తాగితే అంత మంచిది .అల్లం టీ, మిరియాల రసం, సూప్స్ వంటి వేడి పానీయాలు తీసుకోండి .ప్రోటీన్, కూరగాయలు, సీజనల్ పండ్లు పుష్కలంగా తినండి .నిద్ర సమయంలో గది కాస్త వేడిగా ఉండేలా చూసుకోండి .దుప్పటి/బ్లాంకెట్ తప్పనిసరిగ కప్పుకోండి .**3. వృద్ధులు 60ం సంవత్సరాలు**ఃచలికాలం పెద్దవారికి ఎక్కువ సమస్యలు తెస్తుంది జాయింట్ నొప్పులు, ఆస్థమా, హార్ట్ రిస్క్ వంటి సమస్యలు తెచ్చిపెట్టి వాళ్ళని బాగా ఇబ్బంది పెడుతుంది . బయట ఉష్ణోగ్రత ఉదయం మరియు రాత్రి చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి అత్తయ్య లు మామయ్య లు అమ్మమ్మ నానమ్మ తాతయ్యలు పెద్దమ్మలు అవ్వలు బామ్మలు మీరు అందరు కూడాను బయటకు వెళ్లడం తగ్గించాలి అంది మరి తప్పదు . మీరు ఎక్కువగా గోరువెచ్చని నీరు తాగండి లేదంటే మీకు త్వరగా డీహైడ్రేషన్ వస్తుంది ,చర్మంపొలుసుబారిపోతుంది చర్మం పై చిన్నగ గోరుతో గీసిన తెల్లగా కనపడుతుంది పెదవులు ఎండిపోయి పగిలి రక్తం కారుతుంది . మీరు వేజలీన్ వాడండి . మీరు బయటకు వస్తే శాలువాలు ,కాటన్ దుస్తులు , స్వెట్టర్, సాక్స్, గ్లోవ్స్ తప్పనిసరిగ వేసుకోండి . కాళ్లు చల్లబడకుండా జాగ్రత్త గా ఉండాలిబి పి, షుగర్ మందులు టైమ్‌కీ తీసుకొవాలి .శ్వాసకోశ సమస్యలుంటే మాస్క్ పెట్టుకోవడం మరవద్దు. పల్లెటూళ్లలో పొగమంచు దట్టంగా ఉంటుంది ఆలా ఉన్నప్పుడు బయటకు వెళ్లకుండా ఉండం మంచిది.మీరు ఏది తీసుకున్న వేడి వేడి ఆహారం, పాలు ,బ్లాక్ కాఫీ ,బ్లాక్ టి ,సూప్స్ , రాగి జావ, అల్లం, వెల్లుల్లి నాన పెట్టి ఉడికించిన బార్లీ నీళ్లు,నాన్న పెట్టిన 4బాదం పప్పులు తీసుకోంటు వుండాలి .ఎపుడు కూడా మీరు గోరువెచ్చని నీళ్లు మాత్రమే తాగాలిఅందరూ పాటించాల్సిన కొన్ని చిన్న చిన్న సాధారణ జాగ్రత్తలుచల్లని నీటితో స్నానం చేయద్దుబీ గోరువెచ్చని నీరుని మాత్రమే ఉపయోగించండి. చలి గాల్లో ఎక్కువసేపు బయట ఉండకండి.ఇళ్లలో కి గాలి రాకుండా పూర్తిగా మూసేయకండి కొంచెం తక్కువగా అయినా గాలి ప్రసరణ ఉండాలి.సరైన నిద్ర, సమతుల ఆహారం తప్పనిసరిగ తీసుకోండి

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల రూరల్, నవంబర్14,ప్రజాజ్యోతిః**

జగిత్యాల రూరల్ మండలం లోని 2025 నవంబర్15 రోజున 33/11 కేవీ కల్లెడ , లక్ష్మీపూర్ సబ్ స్టేషన్లలో మెయింటెనెన్స్ దృష్ట్యా కల్లెడ తక్కలపల్లి, సోమనపల్లి, సంగంపల్లి, హబ్సిపూర్ గుత్రాజపల్లి అనంతరం మరియు లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం తిమ్మాపూర్ గ్రామాలలో మధ్యాహ్నం 03.30 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున విద్యుత్ వినియోదారులు సహకరించగలరు అనిబి సుందర్ ఏ ఏ ఇ పొలాస వారు తెలిపారు.

## జమ్మికుంట లో ఘనంగా సహకార వారోత్సవాల వేడుకలు



**జమ్మికుంట,నవంబర్14 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట పట్టణంలోని సహకార సంఘం కార్యాలయంలో సహకార వారోత్సవాల వేడుకలు సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు.. పోనగంటి సంపత్ మాట్లాడుతూ.. నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే 72 వ సహకార సంఘాలవార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సంస్థ అభివృద్ధి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని తెలిపారు.ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ డైరెక్టర్లు,సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కోనరావుపేట: నవంబర్.14(ప్రజా జ్యోతి):**

బాలలు బావి భారతావని స్వప్నాలని మండల విద్యాధికారి మురళి నాయక్ అన్నారు.కోనరావుపేట మండలంలోని ధర్మారం పాఠశాలలో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించడం పలువురిని ఆకట్టుకుంది.అలాగే నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.బాల్యం నుండే కష్టపడి చదివితేనే, ఉన్నత శిఖరాలను చేరుతారన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, పాడిన పాటలు అలరించాయి.



# గ్రామాల్లో రెచ్చిపోతున్న వానరాలు

**కనగర్తిలో వృద్ధురాలిపై దాడి**

**బెంబేలెత్తిపోతున్న జనం**

**నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కోనరావుపేట: నవంబర్.14(ప్రజా జ్యోతి):**వనాల్లో ఉండాల్సిన వానరాలు గ్రామాల్లోకి చేరి రోడ్లపై గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడులు చేస్తున్నాయి.కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద తో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు...కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో శుక్రవారం బంగారు ముత్తవ్వ అనే వృద్ధురాలిపై కోతులు దాడిచేయడంతోతీవ్రంగా గాయపడింది.దీంతో కుటుంబసభ్యులు చికిత్స కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రధాన రహదారులపై నిత్యం వందలాది కోతుల గుంపు తిరుగుతూవాహనదారులను,జనాలపైదాడులకుపాల్పడుతున్నాయి...దీంత



ో కోతుల భయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కోతుల గుంపును చూసి వాహనదారులు జంకుతున్నారు.కోతులు పంటల ధ్వంసం చేయడంతో పాటు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను చిందరవందర చేసి ఎత్తుకుపోతున్నాయి.కోతుల భయానికి కారణంగా రైతులు కూరగాయలను సాగు చేసేందుకు ముందుకు రావడం లేదు.అధికారులు,పాలకులు స్పందించి గ్రామాల్లోని కోతులను పట్టి అడవుల్లో వదిలేసి, నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జమ్మికుంట లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం**



**జమ్మికుంట, నవంబర్14 ( ప్రజాజ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24వేల ఓట్లకు పైగ మెజారిటీతో విజయం సాదించినందుకు జమ్మికుంట లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేశారు. గాంధీ చౌరస్తాలో టపాసులు పేల్చి, డీజే పాటలకు డ్యాన్సులు చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. రెండేళ్లుగా కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కి పట్టం కట్టారని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ దేశిని కోటి అన్నారు. ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు.. అనంతరం కాంగ్రెస్ పాటలకు డాన్స్ లు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కోనరావుపేట: నవంబర్.14(ప్రజా జ్యోతి):** కోనరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 72 వ అఖిల భారత వారోత్సవాల సందర్భంగా.జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి గొట్టే రామచంద్రం కెడి సిసి మేనేజర్ దేవరాజ్ సిఈవో కేశవులు పాల్గొన్నారు.




# జడ్పీ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో - ఉపాధ్యాయుల సమావేశం

**గంగాధర ప్రతినిధి నవంబర్ 14(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోశక్రవారంవిద్యార్థులతల్లిదండ్రులతో...ఉపాధ్యాయుల ం సమావేశమయ్యారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండి, వారికి చదువులో ప్రోత్సాహం అందించాలని ప్రధానోపాధ్యాయులు డా. యెలిగేటి మల్లికార్జున్ సూచించారు. తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలలో (పేరెంట్స్ %-%టీచర్స్) మీటింగ్ నిర్వహించమన్నారు.ఈ సమావేశంలో ఎస్ ఏ -1 ఫలితాల సమీక్ష చేపట్టి, విద్యార్థుల చదువు, వారి క్రమశిక్షణ, మరియు వెనుకబడిన విద్యార్థులపై తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు.ఈ సందర్భంలో హెఎం మల్లికార్జున్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతిరోజూ కనీసం ఒక పూట పిల్లలతో కలిసి భోజనం చేస్తూ, వారి చదువుపై ఆసక్తి, అవసరాలను తెలుసుకోవాలని సూచించారు. అలాగే సెల్‌ఫోన్ మరియు సోషల్ మీడియాలో అలవాటు విద్యార్థుల చదువుపై ప్రతికూల




ప్రభావం చూపుతున్నందున, పిల్లలను వాటి నుండి దూరంగా ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమానికి సుమారు 108 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. చైర్‌పర్సన్ శ్రీమతి కస్తూరి మాధవి గారితో పాటు నగేష్, విజయకుమార్, లక్ష్మీరాజం, జగదీశ్వరి, భూమయ్య, మంజుల, రాయమయ్య, రాజబాబు, మల్లేశం, సత్యనారాయణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయి లు. పామ్.పంట సాగుకు రైతులుముందుకు రావాలి

**ఉద్యాన విస్తరణ అధికారి చైర్మన్**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 14. (ప్రజా జ్యోతి):** ఆయిల్ ఫామ్. పంట సాగుకు. రైతులు ముందుకు రావాలని. ఉద్యాన .విస్తరణ .అధికారి. రాజశేఖర్. సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం. రైతులకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కూనారం గ్రామంలో గల. రైతు



వేదిక భవనంలో. వ్యవసాయ ఉద్యాన సహకార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆయిల్ పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఏ. ఈ. ఓ. సంకీర్తన. సి .ఈ .ఓ. విజేందర్. రైతులు. తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ గెలుపు కాంగ్రెస్ అభివృద్ధికి మలుపు

**-జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ బంపర్ "వి"క్టరీ-నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, నవంబర్14 ( ప్రజాజ్యోతి ):** జూబ్లిహిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం తో అభివృద్ధి విషయంలో మరింత బాధ్యత పెరిగిందని,రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ,రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు.ఉప ఎన్నికల్లో రామగుండం శాసన సభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రణవ్ సోమాజిగూడ 288 బూత్ లో మంచి మెజారిటీ సాధించారు,ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని అన్నారు.నూతనంగా ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్



కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ,హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.ప్రధాన కూడళ్లలో బాణాసంచా కాలుస్తూ,మిఠాయిలు తినిపించుకున్నారు.ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో,సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు.ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# జమ్మికుంటలో బిజెపి శ్రేణుల సంబరాలు

**బీహార్ ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుబి**

**జమ్మికుంట, నవంబర్14( ప్రజాజ్యోతి ):** బీహార్ ఎన్నికల ఫలితాలలో బిజెపి కూటమి 206 సీట్లు సాధించిన సందర్భంగా బీజేపీ నాయకులు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు.. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ దొంగ ఓట్లు అంటూ తప్పుడు ఆరోపణలతో ప్రచారం నిర్వహించిన బీహార్ ప్రజలు బీజేపీ కి అధికారం కట్టబెట్టారని అన్నారు.. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కోరే రవిందర్, పల్లపు రవి,



దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, తూడి రవించందర్ రెడ్డి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, శనిగరపు రవి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుప రాణి, ఎదులపురం అశోక్ చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ఘనవిజయం కొనరావుపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**కొనరావుపేట: నవంబర్.14(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోజూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన పట్ల కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు చూపారని సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని, ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రా పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని, బిజెపి, బిఆర్ఎస్ మాటలను ప్రజలుపట్టించుకోలేదని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నిరూపించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మాందాల లింబయ్య. ప్రభాకర్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహా చారి నాయకులు ముదాం ప్రదీప్ రాస రవీందర్ రెడ్డి ముదాం సత్యం దుర్గ నారాయణ లింబయ్య ప్రకాష్ గొట్టే శంకర్ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో నేడు కోర్టు భవన పరిశీలన

## హాజరుకానున్న సివిల్ జడ్జి బీ వీ కిరణ్ కుమార్



**జమ్మికుంట, నవంబర్14( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలో నిర్మించబోయే కోర్టు భవనం కోసం స్థల పరిశీలన చేయుటకు నేడు సీనియర్ సివిల్ జడ్జి బీవీ కిరణ్ కుమార్ హాజరుకానున్నట్లు హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూతల శ్రీనివాస్ తెలిపారు. శనివారం 12 గంటలకు జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు కొరకు హుజరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి హాజరై వసతులను పరిశీలించేందుకు వస్తున్నారని జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంటకి చెందిన న్యాయవాదులు పాత ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం నందు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# బీహార్ ఎన్నికల్లో బిజెపి కూటమి ఘన విజయం



**ధర్మారం,నవంబర్14(ప్రజా జ్యోతి న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ బిజెపి ఘనవిజయం సాధించిన సందర్భంగా ధర్మారం అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో ధర్మారం బిజెపి మండల అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి, ఆధ్వర్యంలో పటాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జంగల్ రాజ్ ఆర్జెడి మహా ఘూట్ బంధన్ యొక్క మోసపూరిత హామీలను గుర్తించి కర్రు కాల్చి వాతపెట్టిన బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ రాహుల్ గాంధీ నాయకత్వానికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు చెంపపెట్టు లాంటివని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ పై ఆ హామీల అమలుకై ఒత్తిడి తెచ్చి ప్రజలకు న్యాయం చేసే విషయంలో మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు,మండల ఉపాధ్యక్షులు,కర్రే లక్ష్మణ్, సామంతుల కిరణ్,దేవి కొమరేష్,సీనియర్ నాయకులు సంధినేని లక్ష్మణ్, రెండ్ల శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి జనగామ సంజీవ్,సురకంటి తిరుపతిరెడ్డి,వన్నెల బాలు వన్నెల బాల్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి,కుంట రాజిరెడ్డి , గడ్డం రాజేశ్వర్ రెడ్డి,నాడెం మల్లేశం,మల్యాల వెంకటేష్, మందపల్లి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బట్టలు అందజేత



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 14. (ప్రజా జ్యోతి):**
కాల్వశ్రీరాంపూర్. మండలంలోని. మీర్జంపేట్. గ్రామానికి చెందిన. పచ్చిక. కేశవరెడ్డి. హై స్కూల్ విద్యార్థులకు. సుమారు 25వేల రూపాయల విలువచేసే. బట్టలను. శుక్రవారం రోజున అందజేశారు. పుల్లూరు సాగర్ విద్యార్థులకు. సేవ చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లగా. స్పందించినాయన బట్టలు పంపించారు. మాజీ. ఎం.పీ.టీసీల ఫోరం. మండల అధ్యక్షుడు పోచల సదానందం గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు. శుక్రవారం రోజున .అందజేశారు. పచ్చి క కేశవరెడ్డిని. విద్యార్థులు. వారి. తల్లిదండ్రులు .అభినందించారు. ఈ కార్యక్రమంలో. హెచ్ఎం మాధవి. ఉపాధ్యాయు లు. రవి వెంకటేష్. కెక్కర్ల తిరుపతి కోడిదల రాజుకుమార్ .మంద రవి .తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహంలోని విద్యార్థులకు. కాస్మోటిక్ బిల్లు అందజేత

## తహసిల్దార్, జగదీశ్వరరావు



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 14. (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్. మండల కేంద్రంలో గల. ఎస్సీ. బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు. ప్రభుత్వం అందించిన .కాస్మోటిక్ బిల్లును. తహసిల్దార్. జగదీశ్వర్ రావుచేతుల మీదుగా. విద్యార్థులకు. శుక్రవారం రోజున అందజేశారు. డిప్యూటీ తహసిల్దార్ శంకర్. వార్డెన్ సత్యనారాయణ .సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం



**ఇల్లందకుంట,నవంబర్14 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డి.అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని టీచర్లుగా విధులను నిర్వహించి, వారు ఎంచుకున్న సబ్జెక్టులను చక్కగా బోధించారు. ఇంటర్ విద్యార్థి వై.సూర్య తేజ ఒక్కరోజు ప్రిన్సిపాల్ గా వ్యవరించారు. ఆ తర్వాత జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అయిలయ్య మాట్లాడుతూ... స్వయం పరిపాలన దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎవరి విధులు ఏ విధంగా ఉంటాయో విద్యార్థులు తెలుసుకుంటారని, దానితో విద్యార్థుల్లో బాధ్యత పెరగడమే గాక క్రమశిక్షణ అలవడుతుందన్నారు . తర్వాత విద్యార్థులు వారి ప్రసంగాలలో టీచర్లుగా ఒక్కరోజు అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి...ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతిగృహ విద్యార్థులకు స్వేటర్ల పంపిణీ

**జమ్మికుంట, నవంబర్14(ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ పట్టణంలోని ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహ విద్యార్థులకు శుక్రవారం స్వేటర్ల పంపిణీ చేసినట్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అజయ్, వినీత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న చలిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఇబ్బంది పడకుండా వసతిగృహ విద్యార్థులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నాణ్యమైన స్వేటర్ లు పంపిణీ చేసినట్లు తెలిపారు.



## కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నెహ్రూ జయంతి



**చొప్పదండి, నవంబర్ 14(ప్రజా జ్యోతి):**
భారత దేశ మొట్ట మొదటి ప్రధాని, భారతరత్న ,స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రు 136వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**చొప్పదండి, నవంబర్ 14(ప్రజా జ్యోతి):**
చొప్పదండి శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాల, బాలికలు ఉపాధ్యాయ వేశాధారణలతో వివిధ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవం గురించి వివరించారు. సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం విద్యార్థులు తమ అనుభవాలను తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ సాంబరాజు, ఇంచార్జి మేడి శంబయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల వారోత్సవాలు

### జెండా ఆవిష్కరించిన సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ.

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం లో రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున సహకార పరపతి సంఘం వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండిత్ జవహర్లాల్ నెహ్రూ సహకార సంఘాలను బ లోపితం చేయాలని ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు .జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు కృష్ణమూర్తి శర్మ వారం రోజులపాటు సహకార సంఘ వారోత్సవాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లక్ష్మణ్ ,కళావతి ,సీఈఓ శశివర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం కోరుట్లలో సంబరాలు



**కోరుట్ల నవంబర్ 14 ప్రజాజ్యోతి:**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘనవిజయం దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నింపింది. అదే ఉత్సాహం కోరుట్ల పట్టణంలోనూ కనిపించింది. పట్టణ బీజేపీ అధ్యక్షుడు బింగి వెంకటేష్ పిలుపుతో నాయకులు మరియు కార్యకర్తలు ఒకేచోట చేరి సంబరాలు చేసుకున్నారు.పటాకులు కాల్చి, బాణాసంచా పేల్చుతూ విజయోత్సవం జరిపిన ఈ కార్యక్రమం పట్టణంలో సందడిని సృష్టించింది. పార్టీ బలం గ్రామాలు, పట్టణాలు దాటుతూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ బీహార్ ఫలితాలు దేశ ప్రజలు మళ్లీ మంచి పాలన, మంచి నాయకత్వం కోరుకుంటున్నారనే దానికి నిదర్శనమన్నారు. కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రజలు గట్టి మద్దతు తెలిపారని అన్నారు.పనిలో నిజాయితీ, ప్రజల సమస్యలపై స్పందన, సంక్షేమ పథకాల అమలు ఇవన్నీ బీజేపీకి వచ్చిన విజయానికి ప్రధాన కారణాలు అని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చేట్లపెల్లి సాగర్, జిల్లా నాయకులు సుదవేణి మహేష్, చిరుమల ధనంజయ్, మాడవేణి నరేష్, పోతుగంటి శ్రీనివాస్, అక్కినపల్లి వెంకటరమణ, గిన్నెల శ్రీకాంత్, తోట రాజేష్ ఒళ్లోజి నగేష్, సడిగే మహేష్, ఉప్పులూటి రాఘవులు, ఎల్లాల నారాయణరెడ్డి, ముల్క ఆంజనేయులు, దామ శ్రావణ్ తదితల ప్రశాంత్ పాతర్ల శంకర్ గోనే సాయి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాగంపేట ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం



**చొప్పదండి, నవంబర్ 14(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రాగంపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకొని పేరెంట్స్, టీచర్ సమావేశం, బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా బోధన చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, ఆటలు,పాటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రవిందర్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సాయన్న , బిజిలి కనకయ్య , శశికళ పాల్గొన్నారు.

# గీర్వాణి విద్యాలయం లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**చొప్పదండి, నవంబర్ 14(ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవంవేడుకలుశు క్ర వా ర ం ఘ ం న ం గా ని ర్వ వి ం చా ర ు . వి ద్యా ర్థ ల ు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని, దేశ భవిష్యత్తు మన పిల్లల చేతుల్లో ఉందని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ , యోగ మాస్టర్ సత్తి నేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**చొప్పదండి, నవంబర్ 14(ప్రజా జ్యోతి):**

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని అవుట్ పేషెంట్ విభాగం, ఐపీ, లేబరేటరీ, లేబర్ రూమ్, ఫార్మసీ స్టోర్ లో మందుల నిల్వలను పరిశీలించారు. 13 సంవత్సరముల పైబడిన మహిళలందరికీ 100శాతం స్క్రీనింగ్ అయ్యేటట్లుగా పూర్తి చేయమన్నారు. ఈ హెల్త్ స్క్రీనింగ్ లో నాణ్యత పెంచమన్నారు. షుగర్ వ్యాధి, అధిక రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయిన వారందరికీ ప్రభుత్వ ఆస్పత్రిలో, ఆరోగ్య కేంద్రంలో ఉచితంగాలభించే మందులను వాడేటట్లు ప్రోత్సహించాలన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ రాజ్ గోపాల్,పిఓఎంహెచ్ఎన్డాక్టర్సయ్యద్సనాజవేరియా,చొప్పదండి వైద్యాధికారి శ్రీ కీర్తన, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో 72వ సహకార వారోత్సవాలు ప్రారంభం

**కరీంనగర్ టౌన్ నవంబర్ 14( ప్రజా జ్యోతి ):** కరీంనగర్, నవంబర్ 14, 2025: కరీంనగర్ పట్టణంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఎన్ ఎఫ్ ఎస్ సీ ఓ బి చైర్మన్ మరియు కరీంనగర్ డి సీ సీ బి చైర్మన్ కొండూరు రవీందర్ రావు 72వ జాతీయ సహకార వారోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. వైస్ చైర్మన్ పి రమేష్, డైరెక్టర్ స్వామి రెడ్డి, సీ ఈ ఓ ఎన్ సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్లు బి శ్రీధర్ మరియు మొహమ్మద్ రియాజుద్దీన్ మరియు సహకార రంగానికి చెందిన ఇతర ఉద్యోగులు మరియు అధికారుల సమక్షంలో ఆయన సహకార జెండాను ఎగురవేశారు. ఈ సంవత్సరం వేడుకల ఇతివృత్తం “ఆత్మనిర్భర భారత్ యొక్క వాహనాలుగా సహకార సంస్థలు”. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ, బ్యాంకు ఉద్యోగులు బ్యాంకు అభివృద్ధికి తమను తాము తిరిగి అంకితం చేసుకోవాలని మరియు దేశంలోనే అత్యుత్తమ సహకార బ్యాంకుగా దాని ఇమేజ్‌ను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. యువ కస్టమర్లను బ్యాంకులోకి ఆకర్షించాలని బ్యాంకు ఉద్యోగులను విజ్ఞప్తి చేస్తూ, పారదర్శకత, నవీకరించబడిన సమాచార సాంకేతికత మరియు కస్టమర్లతో మంచి సంబంధాలను నిర్ధారించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ బ్యాంకు అన్ని బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ రేట్లను అందిస్తున్నందున డిపాజిట్లను మెరుగుపరచడానికి బ్యాంకు ఉద్యోగులను కోరుతూ, ఆర్థిక సహాయం కోసం ఇతరులపై ఆధారపడకుండా కే డి సీ సీ బి కూడా స్వయం సమృద్ధి మరియు స్వావలంబన సాధించాలని రావు అన్నారు. సాధారణ కస్టమర్లకు




8 శాతం వడ్డీ మరియు మహిళలు మరియు సీనియర్ సిటిజన్లకు 8.5 శాతం వడ్డీని అందించే ‘సౌభాగ్య ఫిక్స్‌డ్ డిపాజిట్’ పథకాన్ని బ్యాంకు ప్రారంభించిందని కూడా ఆయన గుర్తు చేశారు. డిపాజిట్లను పెంచడానికి కస్టమర్లతో ప్రచారం చేసి, స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా, కె డి సీ సీ బి చైర్మన్ శుక్రవారం రోజు. ఐ -ఫోన్ వినియోగదారుల కోసం మొబైల్ యాప్ (కరీంనగర్ డి సీ సీ బి)ని ప్రారంభించారు. గతంలో, ఇది కేవలం %ూఅనతీశీఱ% సెల్యులార్ ఫోన్ వినియోగదారులకు మాత్రమే పరిమితం చేయబడింది మరియు ఇప్పుడు ఇది ఐ - ఫోన్ వినియోగదారులకు కూడా అందుబాటులోకి వచ్చింది. ఈ సౌకర్యం వినియోగదారులు ఒకే ప్లాట్‌ఫామ్‌లో డిజిటల్‌గా బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించడానికి వీలు కలిపిస్తుదని సూచించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్ నవంబర్14(ప్రజా జ్యోతి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు. మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి రాజి రెడ్డి, నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్, ఆహ్వాన పత్రిక తయారీ పోటీలు, నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి నిమ్మరాజు రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,




విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బ్లూకోల్ట్స్ పోలీసుల సేవలు అభినందనీయం

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైం,నవంబర్ 14,ప్రజాజ్యోతి:** నగరంలో శాంతి భద్రత పరిరక్షణలో మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు విశేషంగా నిలుస్తున్నాయని ప్రజలకు అండగా,అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందిస్తూ బ్లూకోల్ట్స్ మహిళా సిబ్బంది క్షణాల్లో ఘటనాస్థలికి చేరుకోవడం అభినందనీయమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు,శుక్రవారంపోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్ 26న నుండి కమీషనరేట్ వ్యాప్తంగా మహిళా పోలీసులను బ్లూ కోల్ట్స్ విధుల్లో వినియోగించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు,మహిళలు, వృద్ధులకు ఎప్పటికప్పుడు సహాయం అందించడం,చిన్న చిన్న వివాదాలను చాకచక్యంగా పరిష్కరించడం, ట్రాఫిక్ నియంత్రణలోనూ కీలక పాత్ర పోషించడం వంటి బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.అత్యవసర కాల్స్ అందిన వెంటనే స్పందించి ప్రజల్లో నమ్మకం పెంచుతున్న బ్లూకోల్ట్స్ మహిళా పోలీసుల కర్తవ్య నిబద్ధతకు ప్రజలు కూడా ప్రశంసలు




కురిపిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకునే సమయం సగటున 07 నిమిషాలు పడుతుందన్నారు,మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవని, అన్నీ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, పురుష పోలీసులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. పాయింట్ బుక్ చెకింగ్స్ , రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ఆరాతీయడం, విలేజ్ పోలీసు అధికారిణిగా రాణించడం,గ్రామ పంచాయితీల వద్ద పబ్లిక్ ప్లేసుల్లో పోలీసుల ద్వారా పొందే సేవలను గోడపత్రికలు అతికించి స్థానిక ప్రజలకు తెలియజేయడం చేస్తున్నారని సీపీ తెలిపారు.వైద్యుల సమక్షంలో అకస్మాత్తుగా గుండెపోటు సంభవించిన వ్యక్తికి ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్ నిర్వహించే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ,వైద్య బృందం, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పట్ల సంబరాలు

### బి జె పి. మండల అధ్యక్షుడు. చిలువేరి సంపత్ కుమార్.



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 14. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ .మండల కేంద్రంలోని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో. బిజెపి మండల అధ్యక్షుడు. చిలువేరి సంపత్ కుమార్. ఆధ్వర్యంలో. బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో. బిజెపి ఘన విజయం పట్ల. శుక్రవారం రోజున స్వీట్లు. పంపిణీ చేసి. బాణాసంచ పేల్చి .సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కౌన్సిల్ సభ్యుడు. యు. కుమార్. మండల ఉపాధ్యక్షుడు. పిల్లల మల్లి రాములు. మండల కార్యదర్శి. గరిడే కిషన్. బిజెపి నాయకులు పూరిల్ల దిలీప్ కుమార్. ముల్కోజ్ వెంకటేశ్వర్లు.దాసరి కృష్ణ. చొప్పరి సదానందం. దుస్తా సాయికుమార్. చిలువేరి సదయ్య. సోన్నాయి టెంకం రాజయ్య. సేన వీణ కుమార్. రవి. రాజు. బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్మాస్ పూర్ లో తాళాలు వేసిఉన్న ఇళ్లల్లో దొంగతనం

### క్లూస్ టీం ,జాగిలాలతో పోలీసుల దర్యాపు

**ఎల్లారెడ్డిపేట నవంబర్14 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



ఆల్బస్పూర్ గ్రామంలో గురువారం రాత్రి తాళం వేసి ఉన్న ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగలు చొరబడి దూసుకెళ్లినట్టు సమాచారం. గ్రామానికి చెందిన వంగ భూలక్ష్మి ,పెద్దవేలి రాజు, జీడి దేవరాజు ,బొడ్డు లచ్చయ్య కుమారుడి ఇండ్లలో దొంగతనము జరిగిందని సమాచారం , దొంగతనం మరికొన్ని ఇండ్లలో జరిగాయని గ్రామస్తులు తెలిపారు . దీనిపైన పోలీసులు క్లూస్ టీం, జాగిలాల్ ద్వారా పరిశీలించే దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వం వైపే తెలంగాణ ప్రజలు

### మండల కాంగ్రెస్ నేత ఇప్ప శ్రీనివాసరెడ్డి

**చొప్పదండి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు



ప్రజా ప్రభుత్వం వైపే ఉన్నారని మరోసారి నిరూపించారని చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్, నవీన్ యాదవ్ విజయం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ప్రతిపక్షాలకు రేవంత్ రెడ్డి బలమైన నాయకత్వం మరోసారి నిరూపితమైందని, ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ,బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్యగౌడ్, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరికొనుగోలు ప్రారంభం

## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 14. (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. జాఫరా?న్పేట్. ఇదు లపూర్. మంగపేట్. గ్రామాల్లో. ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను. మాజీ ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్. శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్ విండో చైర్మన్లు. గజవెల్లి పురుషోత్తం. చదువు రామచంద్రారెడ్డి. మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలతో ...(మొదటిపేజీ తరువాయి)

రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్న కుక్కలను నియంత్రించాలని సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన ఆదేశాల మేరకు వాటి కోసం షెడ్లు వేసి తరలించడానికి బల్దియా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం వీధి కుక్కలకు రేబీస్ టీకాలు, సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేయడానికి గత సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ భారీగానే ఖర్చు పెట్టింది. గతంలో వెయ్యి కుక్కలకు వ్యాక్సినేషన్, శస్త్ర చికిత్సలకు రూ 16 లక్షలు ఖర్చు చేశారు. గత సంవత్సరం రూ ఒక్కో కుక్కకు రూ.1650 చొప్పున రూ.16.50 లక్షలు జనరల్ నిధుల నుంచి మంజూరీ ఇచ్చింది. జిల్లాలో చికెన్, మటన్, దుకాణాల వద్ద మాంసం వ్యర్థాలకు అలవాటు పడిన కుక్కలు క్రూరంగా దాడి చేస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా రోడ్లపై కూడా వ్యర్థాలు ఎక్కువగా పడేయడంతో కుక్కలు వాటికి అలవాటు పడి జనవాసాల మధ్య తిరుగుతూ దాడులు చేస్తున్నాయని తెలుస్తోంది. రోడ్లపై సంచులతో వెళ్తున్న వారిపై దాడి చేసి వాటిని లాగుతున్నాయి. గ్రామాల్లో మేకలు, గొర్రెల మందలపై దాడులు చేస్తూ పీక్కుతింటున్నాయి. గ్రామాల్లో మందలపై దాడిచేయడం వల్ల వందల సంఖ్యలోనే చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. జిల్లాలో ప్రధానంగా వీధి కుక్కలు చిన్నారులపై దాడి చేస్తుండడంతో తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. పాఠశాలకు సైకిళ్లపై, నడుచుకుంటూ వస్తున్న కుక్కలు గుంపులుగా దాడి చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఒంటరిగా పిల్లలను పంపించడానికే భయపడుతున్నారు. మరోవైపు రాత్రి వేళల్లో వివిధ పనుల నిమిత్తం వెళ్లి వచ్చేవారు కూడా భయపడుతున్నారు. బుల్లెట్ అకారంలో ఉండే రాబ్డిడో అనే వైరస్ వైద్య పరిభాషలో రేబీస్‌గా పిలుస్తాం. పెంపుడు జంతువుల ద్వారా వచ్చే రేబీస్ మనకు ప్రధానంగా కుక్క కాటు ద్వారా వస్తోంది. రేబీస్ ఉన్న కుక్క కరవకపోయినా, ప్రాణాంతకంగా మారే సంఘటనలు ఉన్నాయి. గోళ్లతో గీరినా, రక్కినా, పండ్లు గీచుకుపోయినా, అంతకుముందు ఉన్న గాయాల మీద నాకినా, తినే అహారంలో మూతి పెట్టినా, చొంగ కార్చినా, పిల్లలు అటవస్తువులను ముందుగా కుక్క నాకి ఉంటే వాటిని పిల్లలు నోట్లో పెట్టుకోవడం వల్ల రేబీస్ వ్యాధి రావడానికి మార్గాలుగా ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రేబీస్ వ్యాధి ఎక్కువ శాతం పిచ్చికుక్క కరవడం ద్వారా సోకుతుంది. కుక్క కరవగానే నరాల ద్వారా వేగంగా మెదడుకు చేరి వ్యాధిని కలిగిస్తుంది. కుక్క కరిచిన తొమ్మిది రోజుల నుంచి కొన్ని నెలల్లోపు ఎప్పుడైనా లక్షణాలు కనబడవచ్చు. సాధారణంగా నాలుగు నుంచి 8 వారాల్లో బయటపడుతుంది. మెదడు దగ్గర కుక్క కరిస్తే త్వరగా, ఇతర ప్రాంతాల్లో కరిస్తే కొంత ఆలస్యంగా లక్షణాలు బయటపడుతాయి. గీచుకుపోయిన గాయం ద్వారా అయితే కొంత సమయం పడుతుంది. లోతుగా పండ్లు దిగి కండను పీకేసినా త్వరగా లక్షణాలు బయటపడుతాయి. కరిచిన చోట నొప్పి, పొడిచినట్లు బాధ తలనొప్పి, గొంతువాపు, ఒళ్లు నొప్పులు, నీరసం ఆకలి మందగించడం, వాంతులు, పొడిదగ్గు, నాడీ మండలానికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయి. రోగ నిరోధక శక్తి ఉన్న సమయంలోనే పిచ్చికుక్క కరిస్తే వారం రోజులకు ఒకటి చొప్పున ఇంజక్షన్లు తీసుకోవాలి. రేబీస్ వ్యాధి రాకుండా ముందే ఇంజక్షన్లు తీసుకోవడం ద్వారా నియంత్రించవచ్చు. రేబీస్ వ్యాధి వచ్చిన తరువాత చికిత్స లేదనే చెప్పుకోవచ్చు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

## -వంద ఎకరాల లక్ష్యానికి సహకరిస్తాం - చైర్మన్ వెంకట్ రెడ్డి




**ధర్మారం,నవంబర్14 (ప్రజాజ్యోతి న్యూస్):**
వ్యవసాయ,ఉద్యాన,సహకార శాఖ,తిరుమల ఆయిల్ కెన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై ధర్మారం మండలం,మల్లాపూర్ రైతువేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పత్తిపాక సహకార సంఘం చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మా సొసైటీ ద్వారా మాకు ఇచ్చిన 100ఎకరాల లక్ష్యాన్ని పూర్తిచేయుటకు మా వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు.మండల ఉద్యాన విస్తరణ అధికారి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు పంట రైతు ఇంట సిరుల పంట మార్పిడి చేస్తే రైతు ఆర్థిక స్థితిగతులు మెరుగు పడుతాయి అన్నారు.రైతు కేవలం ఒక ఆయిల్ పంట మీదనే 150000 ఒక లక్ష యాభై వేల రూపాయల నికరం ఆదాయం పొందవచ్చని,నాటిన మూడు సంవత్సరాలనుండి పంట ప్రారంభమై 30సంవత్సరాలు వరకు దిగుబడి వస్తుందని, అంతే కాకుండా అంతర పంటలు ఐన కోకో,వక్క ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని ఇప్పుడున్న పరిస్థితి లో ఇతర పంటలైన వరి,పత్తి,మొక్కజొన్న పంటలకంటే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే అధిక ఆదాయం పొందే పంట అయిల్ పామ్ పంట మాత్రమే అన్నారు.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని రెబ్బాలుదేవపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లోని పెద్దరాత్తుపల్లిలోప్యాక్టరీనిర్మాణపనులుజరుగుతున్నాయన్నారు.రాష్ట ప్రభుత్వం ఆయిల్ పామ్ పంట కు భారీ ప్రోత్సహం అందిస్తుందని,బిందు సేద్యానికి ఎస్సి,ఎస్టీ రైతులకు 100 శాతం,బీసీ రైతులకు 90 శాతం,మిగత రైతులకు 80 శాతం ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని,ఒక అయిల్ పామ్ మొక్కకు 20 రూపాయలు కడితే సరిపోతుందన్నారు.ప్రతి ఎకరానికి 4200 రూపాయలు నిర్వహణ ఖర్చులు కూడ నాలుగు సంవత్సరాలు అందిస్తుందని,నీటి వసతి ఉన్న ప్రతి రైతు ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని,మన మండలంలోని నర్సింగాపూర్ గ్రామములో బద్దం రాంరెడ్డి పొలంలో గత 5 నెలల నుండి అయిల్ పామ్ గెలలు కత్తిరింపు జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం లో 80000 రూపాయల వరకు ఆదాయం వచ్చిందని,ప్రస్తుతం మనం మలేషియా,థాయిలాండ్ నుండి లక్ష కోట్లు పెట్టి దిగుబడి చేసుకుంటున్నామన్నారు.రైతులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రాథమిక సహకార సంఘాల సీఈవోలు చైర్మన్లు, డైరెక్టర్లు తమ వంతు బాధ్యతగా ఒక్కొక్క సహకారం సంఘం నుండి 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.ప్రస్తుతానికి మార్కెట్లో ఆయిల్ ఫామ్ గెలల ధర టన్నుకు 19000 వేలకు పైగా ఉందని 2022లో ఆయిల్ పామ్ పంట వేసిన రైతులకు దిగుబడి వస్తుందన్నారు.వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి శివకృష్ణ తన పరిధిలో ఉన్న గ్రామలలో 5 ఎకరాల పైన గల 10,15, 20 ఎకరాల ఉన్న రైతులు వివరాలను అందిస్తానని తెలియజేశారు.తిరుమల ఆయిల్ కేం కంపెనీ ఫీల్డ్ అధికారి మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరగా జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పత్తిపాక చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు పసునూటి శ్రీనివాస్,డైరెక్టర్లు, అసిస్టెంట్ రిజిస్టార్ అనిల్,ధర్మారం ఏవో భాస్కర్,మానిటరింగ్ అధికారి సత్యనారాయణ,ఉద్యాన శాఖ హెచ్ఈఓ మహేష్, ఎఫ్ఓ హరీష్,ఏఈఓ శివకృష్ణ, పత్తిపాక సీఈఓ బుచ్చయ్య, సంఘ కార్యదర్శి,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# సింగిల్ విండోలో జెండా ఆవిష్కరించిన చైర్మన్ వెంకటరెడ్డి

**ధర్మారం,నవంబర్ 14(ప్రజా జ్యోతి న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం లిమిటెడ్ పత్తిపాక ఆధ్వర్యంలో వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవంలో భాగంగా చైర్మన్ వెంకటరెడ్డి కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగాచైర్మన్ మాట్లాడుతూ...రైతు సంక్షేమం,వ్యవసాయ ప్రోత్సాహం కోసం సింగిల్ విండో కార్యాలయం చేస్తున్న సేవలను చైర్మన్ వెంకటరెడ్డి గుర్తుచేశారు.భవిష్యత్తులో గ్రామ రైతులకు మరిన్ని సదుపాయాలు చేపట్టనున్నట్లు వారు




తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈవో బుచ్చయ్య, ప్రభంజన్ రెడ్డి, కరుణాకర్,సిబ్బంది పాల్గొన్నారు.

# పివి కృష్ణారావుకు మరో అరుదైన గౌరవం




**సుల్తానాబాద్, నవంబర్ 14: (ప్రజా జ్యోతి)**
వాస్తు రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన పీవీ కృష్ణారావుకు మరో ప్రతిష్టాత్మక గౌరవం దక్కింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వార్షిక మహోత్సవం సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవంలో ఆయనను ఘనంగా సత్కరించారు. 2000కు పైగా వాస్తు ప్లానింగ్‌లు రూపొందించి ప్రజలకు మార్గనిర్దేశం చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారు.శ్రీ త్యాగరాజ కళాబృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ప్రధాన అతిథులుగా హాజరైన డాక్టర్ సిహెచ్ వెంకట చారి , వారి టీమ్ సభ్యులు కృష్ణారావుకు అవార్డును అందజేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగింపు వరకు ఉత్సాహభరితంగా సాగి సభలో పాల్గొన్న ప్రజలు కృష్ణారావును అభినందించారు. ఈ సందర్భంగా నాగమణి శర్మ నీ కూడా నిర్వాహకులు వందనాలతో సత్కరించారు. అవార్డు అందుకున్న పీవీ కృష్ణారావు మాట్లాడుతూ నా పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్, నా కాట్నపల్లి గ్రామ ప్రజల ఆదరణే నాకు ఈ గౌరవం దక్కేలా చేసింది. వాస్తు సేవలను అందించే క్రమంలో ఈ గుర్తింపు నాకు మరింత బాధ్యతను తీసుకొచ్చింది అని చెప్పారు.స్థానిక ప్రముఖులు, కళా బృంద సభ్యులు, వాస్తు రంగం అభిమానం గల పలువురు ఈ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.